
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 27.5
కనిష్ఠం 16.4
****
ANDHRAJYOTHY



నల్లగొండ
5
బుధవారం 26 నవంబరు 2025

ధూంధాం నుంచి సినీ ప్రయాణం

- ఉద్యమ, మానవతా విలువలే కోదారి శ్రీనివాస్ పాటలు
- మూడు సినిమాల్లో సహ నటుడిగా, లిరిక్ రైటర్‌గా గుర్తింపు



6

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240



వందేభారత్‌కు అదనపు బోగీలు

నేటి నుంచి అమర్చనున్న రైల్వే శాఖ

7



సబ్ మార్కెట్ యార్డు ప్రారంభమెప్పుడో?

- రూ.1.70కోట్లతో మాంద్రలో ఏర్పాటు
- సబ్ మార్కెట్ కార్యాలయం, షెడ్డు నిర్మాణం పూర్తి
- యార్డు ప్రారంభానికి అదనపు గోదాం మంజూరుతో ముడి?

7

అక్కలాయిగూడెం పాఠశాలలో

చెట్లు నరికివేత

6



పంచాయతీ పోరుకు మోగిన నగారా



- ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మూడు దశల్లో ఎన్నికల నిర్వహణ
- రేపటి నుంచే నామినేషన్లు
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- అమలులోకి ఎన్నికల కోడ్
- డిసెంబరు 11న తొలి దశ, 14న రెండో దశ, 17న చివరి దశ పోలింగ్
- అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన

గ్రామపంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లా అయిన నల్లగొండలో మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. అందుకోసం కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తిచేసింది.

● ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ

జిల్లాలో 33 మండలాల్లోని 869 గ్రామపంచాయతీల్లో 7,494 వార్డులు ఉండగా, వీటికి మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదలైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, నియమావళిని ఎవరు ఉల్లంఘించినా నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికలకు ఈ నెల 27వ తేదీన నామినేషన్ల ఘట్టం మొదలవుతుండగా, డిసెంబరు 17న మూడో దశ పోలింగ్, ఫలితాల వెల్లడి వరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉండనుంది. ఈ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లోని 10,73,506 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల పోలింగ్ ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలకు ముగిస్తారు. అనంతరం అదేరోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఎన్నికల ఫలితాన్ని ప్రకటిస్తారు. ఉపసర్పంచ్ ఎన్నిక సైతం అదే రోజున నిర్వహిస్తారని ఎన్నికల సంఘం షెడ్యూల్‌లో పేర్కొంది.


● మూడు విడతల్లో ఎన్నికలు

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహిస్తారు. మొదటి విడతలో నల్లగొండ, చండూరు డివిజన్లలోని 14 మండలాల్లోని 318 గ్రామపంచాయతీలు, 2,870 వార్డులకు ఎన్నికలు జరుగుతాయి. రెండో విడతలో మిర్యాలగూడ డివిజన్‌లోని 10 మండలాల్లోని 282 గ్రామపంచాయతీలు, 2,418 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. మూడో విడతలో దేవరకొండ డివిజన్‌లోని తొమ్మిది మండలాల్లోని 269 గ్రామపంచాయతీలు, 2,206 వార్డు స్థానాలకు ఎన్నికలు

మిగతా 8వ పేజీలో...

● సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు

జిల్లాలో పోలింగ్‌స్టేషన్లలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ అదనపు పోలీస్ బందోబస్తు వినియోగించాలని నిర్ణయించారు. 652 సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లను గుర్తించగా, 304 సున్నితమైన ప్రాంతాలుగా, మరో 18 అతి సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించారు. ఇక్కడ అదనపు పోలీస్ బలగాలను నియమించడంతో పాటు, రౌడీషీటర్ల బైండోవర్లు, పాతకేసుల నిందితులపై కన్నేసి ఉంచుతామని పోలీస్ అధికారులు తెలిపారు.



● బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు సిద్ధం

ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే జిల్లా యంత్రాంగం బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేసింది. గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు పింక్ రంగు బ్యాలెట్ పత్రాలు, వార్డు మెంబర్ స్థానాలకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశారు. అదేవిధంగా మొత్తం 7,494 బ్యాలెట్ బాక్సులతో పాటు 10శాతం రిజర్వ్ బాక్సులను కూడా అధికారులు అందుబాటులో ఉంచారు.

ఎన్నికల ప్రక్రియ ఇలా..	మొదటివిడత	రెండోవిడత	మూడోవిడత
ఎన్నికల నోటిఫికేషన్	27.11.2025	30.11.2025	03.12.2025
జాబితాల ప్రదర్శన	27.11.2025	30.11.2025	03.12.2025
నామినేషన్ల స్వీకరణ	27.11.2025	30.11.2025	03.12.2025
నామినేషన్లకు గడువు	29.11.2025	02.12.2025	05.12.2025
నామినేషన్ల పరిశీలన	30.11.2025	03.12.2025	06.12.2025
చెల్లిన నామినేషన్ల ప్రకటన	30.11.2025	03.12.2025	06.12.2025
అభ్యంతరాల స్వీకరణ	01.12.2025	04.12.2025	07.12.2025
అభ్యంతరాల పరిష్కారం	02.12.2025	05.12..2025	08.12.2025
నామినేషన్ల ఉపసంహరణ	03.12.2025	06.12..2025	09.12.2025
అభ్యర్థుల ప్రకటన	03.12.2025	06.12.2025	09.12.2025
పోలింగ్ తేదీ	11.12.2025	14.12.2025	17.12.2025
	(ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు)		
ఓట్ల లెక్కింపు	11.12.2025	14.12.2025	17.12.2025
	(మధ్యాహ్నం 2గంటల నుంచి)		
ఉపసర్పంచ్ ఎన్నిక	విజేతలను ప్రకటించిన వెంటనే		

(ఏదైనా కారణంతో నిర్వహించలేకపోతే, మరునాడు నిర్వహిస్తారు)

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంచేస్తే

కఠిన చర్యలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎంపీడీవోలు, ఎంపీవోలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మరోసారి అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించాలన్నారు. ప్రధానంగా విద్యుత్, తాగు నీరు, ర్యాంపులు, తదితర సౌకర్యాలు చూడాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, సిబ్బంది విధులను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా, విధులకు హాజరుకాకపోయినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ్ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి మండలంలో గృహ ప్రవేశంలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాంగ్రెస్‌తోనే బడుగుల అభ్యున్నతి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి, మాడ్గులపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అన్నపరెడ్డిగూడెం, మాడ్గులపల్లి మండలంలోని పోరెడ్డిగూడెం గ్రామాల్లో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ, గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌ల పేర్లతో కోట్ల రూపాయలను దండుకుందేగానీ ఏ ఒక్క నిరుపేదకు ఇంటిని అందించిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను, వడ్డీ లేని రుణాలు అందించిందన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్లు హేమలత, సరోజ, ఎంపీడీవోలు జితేందర్‌రెడ్డి, వంశీ, హౌసింగ్ ఏఈ సంకీర్తన, నాయకులు జూలకంటి సైదిరెడ్డి, చిరుమర్రి కృష్ణయ్య, మాలి కాంతారెడ్డి, రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, పల్లా వీరయ్య, సోమమ్మ, అశోక్, సందీప్, నగేష్, గిరి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

డీఎంహెచ్‌వో శ్రీనివాస్



వేంకటేశ్వరనగర్ పల్లె దవాఖానాను తనిఖీచేస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

చింతపల్లి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని వేంకటేశ్వరనగర్ పల్లె దవాఖానాతో పాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేశ రవి, పీహెచ్‌సీ వైద్యాధికారి వంశీకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ బాదేపల్లి స్వప్న, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

డీఈవో భిక్షపతి



లెంకలపల్లి పాఠశాలలో విద్యార్థిని సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో భిక్షపతి

మర్రిగూడ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన చేయాలని డీఈవో భిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని లెంకలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మూడో తరగతి గదిలో విద్యార్థితో ఆంగ్ల పదాలు రాయించి, వాటిని చదివించి వాటి అర్థాలను రాబట్టారు. ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈవో వెంట ఎంఈవో బిట్టు శ్రీనివాస్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు యాదయ్య, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో డీసీసీ దుమారం!

- కైలాష్‌ను తొలగించాలని మంత్రి వెంకట్‌రెడ్డి డిమాండ్
- అసభ్య పదజాలంతో దుర్భాషలాడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఫిర్యాదు
- మంత్రి ఫిర్యాదుతో పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ



నల్లగొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నల్లగొండ కాంగ్రెస్‌లో డీసీసీ అధ్యక్ష పదవిపై దుమారం చెలరేగింది. డీసీసీ అధ్యక్ష పదవి నుంచి పున్నా కైలాష్ తొలగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సీఎంతోపాటు పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ నేతలకు ఫిర్యాదులు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. తనను, తన కుటుంబీకులను, తల్లిదండ్రులను దూషిస్తూ కైలాష్ మాట్లాడిన వీడియోలను తాజాగా, సోషల్ మీడియాలో వైరల్ చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించిన మంత్రి పీసీసీ అధిష్ఠానానికి వీడియోలు సహా ఫిర్యాదు చేశారు. స్వయంగా మంత్రి వెంకట్‌రెడ్డి ఫిర్యాదు చేయడంతో సీఎం, అధిష్ఠానం ఎలా స్పందిస్తుందనేది ఉత్కంఠగా మారింది. కీలకమైన గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులను ముందుండి నడపాల్సిన డీసీసీ అధ్యక్షుడిని తక్షణమే ఆ పదవి నుంచి తప్పించాలని మంత్రి ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చకు దారితీసింది. ఈ సందర్భంలో అధిష్ఠానం ఎలా వ్యవహరిస్తుందనే అంశంపైనే అందరి దృష్టి నెలకొంది.

పంచాయతీ ఎన్నికల వేళ అయోమయం

పంచాయతీ ఎన్నికలకు ప్రచారం చేయాల్సిన సమయంలో డీసీసీ అధ్యక్ష పదవి నుంచి నూతనంగా నియమితుడైన పున్నా కైలాష్‌ను తప్పించాలని మంత్రి వెంకట్‌రెడ్డి ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చకు దారితీసింది. తన రాజకీయ జీవితంలో కక్షసాధింపు వ్యవహారాలు లేవని, సుదీర్ఘ రాజకీయజీవితంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఎంపీగా గెలిచానని, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యజించిన తనపై, తన కుటుంబసభ్యులపై, తల్లిదండ్రులపైనా అకారణంగా కైలాష్ దుర్భాషలాడారని, ఆ వీడియోలను ఇప్పుడు అసందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తనను, తన కుటుంబీకులను తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని మంత్రి, సీఎం సహా తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ వీడియోలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అయిన అంశంపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేస్తానని, అధిష్ఠానం, సీఎం కైలాష్‌ను తక్షణం బాధ్యతల నుంచి తప్పించి, మరోనేతకు అప్పగించాలని మంత్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో డీసీసీ అధ్యక్ష పదవిలో కైలాష్‌ను కొనసాగించే విషయంలో అధిష్ఠానం పునరాలోచన చేస్తుందని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చసాగుతోంది.

మూడు రోజుల్లో మారిన సీన్

రాష్ట్రంలోనే పెద్ద జిల్లా, కాంగ్రెస్ కంచుకోటలాంటి ఈ ప్రాంతంలో డీసీసీ అధ్యక్షుడిపై ఏకంగా కీలకమైన మంత్రి ఫిర్యాదు చేయడంతో సమన్వయంతో పార్టీని ముందుకు నడపడం కష్టమనే భావన వ్యక్తమవుతోంది. డీసీసీ అధ్యక్షుడిగా కైలాష్ నియామకమైన మూడు రోజుల్లోనే సీన్‌మారిపోవడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ రేగింది. కీలకమైన జిలా కావడంతో డీసీసీ అధ్యక్ష పదవికి క్రేజ్ ఏర్పడి, కీలక నేతలు ఈ పదవికి పోటీపడ్డారు. కైలాష్‌తోపాటు చివరి వరకు పోటీపడిన పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తనకి ఛాన్స్ రాకపోవడంపై ఆదివారం నియోజకవర్గ కీలక కాంగ్రెస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన తన అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు,

మిగతా 8వ పేజీలో...

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

కలెక్టర్ ఇలా తిపాఠి

మిర్యాలగూడ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.10.10కోట్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళాభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. మిర్యాలగూడలో పెట్రోల్ బంక్ నిర్వహణకు స్థలం చూడాలని, మహిళా సంఘాల కోసం ప్రత్యేకించి భవన నిర్మాణానికి స్థలం చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో మహిళలకు రైస్ మిల్లుల నిర్వహణ అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎమ్మెల్యే సతీమణి మాధవి, తదితరులు పాల్గొన్నారు.



నిరాశ్రయులకు ప్రభుత్వం అండ

నిరాశ్రయులకు ప్రభుత్వం అండగా ఉంటోందని కలెక్టర్ అన్నారు. మంగళవారం వేకువజామున పట్టణంలోని ప్రకాశ్‌నగర్ నిరాశ్రయుల విశ్రాంతి భవనాన్ని ఆమె తనిఖీ చేశారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న సైదిరెడ్డితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిరాశ్రయుల భవనాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుచికర భోజనం, ఆరోగ్య పరీక్షలు, ఇతర సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఆర్థిక క్రమశిక్షణతో ఉండాలి

నల్లగొండ (కలెక్టరేట్): మహిళలు ఆర్థిక క్రమశిక్షణ సాధించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా రూ.26.34 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కాంగ్రెస్‌ను ఓడించి గుణపాఠం చెప్పాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

దేవరకొండ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గుడిపల్లి మండలం జి.భీమనపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆయన ప్రకటించారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో పీఏపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లపురెడ్డి, నర్సింహ, పరమేష్, రాజశేఖర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

'జీవో 46తో బీసీలకు తీవ్ర అన్యాయం'



దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న బీసీ నాయకులు

నల్లగొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను వంచిస్తున్నాయని జీవో 46తో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీసీ జేఏసీ చైర్మన్ చక్రహరి రామరాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవో 46 బీసీలకు గుదిబండగా మారిందన్నారు. జిల్లాలో 2019లో బీసీలకు 164 స్థానాలు ఉండగా, ఈ జీవో ప్రకారం 140 స్థానాలు మాత్రమే కేటాయించారన్నారు. తక్షణమే ప్రభుత్వం మార్పు చేర్పులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేశబోయిన శంకర్, చొల్లేటి ప్రభాకర్, కాసోజు విశ్వనాథం, నల్ల సోము మల్లన్న, నకిరేకంటి కాశయ్య, కంది సూర్యానారాయణ, చొల్లేటి రమేష్, వాడపల్లి సాయిబాబా, నల్ల మధు, గుంటోజు గోవర్ధన్, పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

మాడ్గులపల్లి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి రాష్ట్ర విశ్రాంత జేడీ వీకే.శర్మ, జిల్లా పశువైద్యాధికారి జూలకంటి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెరువుపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 50 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్‌కుమార్, రాంరెడ్డి, యశ్వంత్, సందీప్‌కుమార్, అశోక్, పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలను

విజయవంతం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎండీ.సలీం

నల్లగొండటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈనెల 29, 30వ నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం పిలుపునిచ్చారు. మంగళవారం సంఘం జిల్లా మహాసభల పోస్టర్లను ఎలక్ట్రిసిటీ స్టోర్ దగ్గర ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గ హక్కుల కోసం సీఐటీయూ అనేక పోరాటాలు చేసిందన్నారు. ఈనెల 29న పట్టణంలో కార్మిక ప్రదర్శన నిర్వహించనున్నామని, దీనికి పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దండంపల్లి సత్తయ్య, అవుట రవీందర్, అద్దంకి నరసింహ, సైదాచారి, గంజి రాజేష్, ఆవుల అనురాధ, చింతకాయల సంతోష్ కుమార్, జీడిమెట్ల నరసింహ, పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్



ఎరువుల దుకాణాన్ని తనిఖీచేస్తున్న జేడీ శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వ్యాపారులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని పలు దుకాణాలను తనిఖీచేసి స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసిన రైతులు రశీదు తీసుకోవాలన్నారు. నాణ్యతా లోపాలు ఉంటే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చలి వాతావరణం ఉన్నందున రైతులు మరో వారం రోజుల పాటు వరి విత్తనాలు వేయవద్దని సూచించారు. యాసంగికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట ఏడీఏ సైదానాయక్ ఉన్నారు.

46 జీవోను వెంటనే రద్దు చేయాలి

● బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ రాందేవ్

నార్కట్‌పల్లి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బీసీలకు నష్టం చేకూర్చే జీవో 46ను వెంటనే రద్దు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీ రాందేవ్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం బీసీ సంఘాలు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాందేవ్ మాట్లాడుతూ పార్టీల పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం కాకుండా చట్టపరంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా, ఉద్యోగాల్లోనే కాకుండా స్థానిక ఎన్నికల్లోనూ న్యాయం జరగాలంటే రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బంద్‌కు మద్దతిచ్చిన తరహాలనే అన్ని బీసీ సంఘాలు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కోర్టులు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తీర్పులు

ఇవ్వకుండా ఉండాలంటే రాజ్యాంగాన్ని సవరించడమొక్కటే మార్గమన్నారు. బీసీలకు వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వచ్చిన కొన్ని రాష్ట్రాల్లో బీసీలు ఉద్యమాలు చేయలేదు కాని తెలంగాణాలో మాత్రం బీసీలు ఐక్యతగా ఉండి బీసీ బంద్‌ను విజయవంతం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓరుగంటి వంశీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్‌గౌడ్, నాయకులు ఎడ్ల మహలింగం, కర్నాటి యాదగిరి, నరేందర్‌రెడ్డి, దాసరి కృష్ణ, ఉపేందర్, మణికంఠ, భాస్కర్, ఉషశ్రీ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ధూంధాం నుంచి సినీ ప్రయాణం

● ఉద్యమ, మానవతా విలువలే కోదారి శ్రీనివాస్ పాటలు ● మూడు సినిమాల్లో సహ నటుడిగా, లిరిక్ రైటర్‌గా గుర్తింపు ● అనేక షార్ట్ ఫిల్మ్‌లకు కథలు



తెలంగాణ పోరాట ఉద్యమ నేపథ్యం ఆయనను ధూంధాం వైపు మళ్లించింది. బతుకు, ఆత్మగౌరవం కోసం తిరుగుబాటు, సామాజిక నేపథ్యం, మానవతా విలువలు నేర్పే పాటలు రాయడం అభిరుచి కావడంతో ఆయన ప్రయాణం సినిమాల వైపు మళ్లింది. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గంగాపురం గ్రామంలో పేద రైతు కుటుబానికి చెందిన కోదారి శ్రీనివాస్(శ్రీను). సినీ కళాకారుడిగా, పాటల రచయితగా రాణిస్తున్నారు.

● ఆంధ్రజ్యోతి, మోత్కూరు



పోరు తెలంగాణ సినిమాలో ఓ సన్నివేశంలో హీరో నారాయణమూర్తితో శ్రీను(ఫైల్)

పదో తరగతి వరకు గుండాల జడ్పీహెచ్‌ఎస్‌లో, ఇంటర్ ప్రథమ సంవత్సరం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆయన హైదరాబాద్ వెళ్లి అక్కడ ఇంటర్ పూర్తిచేశారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చదివారు. చదువుకునే రోజుల నుంచే పాటలు రాసేవారు. తొలత అరుణోదయ సాంస్కృతిక సంస్థలో చేరిన శ్రీను పాటలు రాసి, పాడేవారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎన్నో పాటలు రాసి, ధూంధాం వేదికల్లో పాడారు. 'అసోయిధూల హారతి, కాళ్లగజ్జెల గమ్మతి', 'బొంబాయి పోతున్న అమ్మమాయమ్మ.. ఉండు పైలంగా అమ్మమాయమ్మ', 'ముద్దుల రాజాలు ఉత్తర మేస్తున్న కొడుకా', జనంగూడి జాతరెల్లి పోదాం.. తెలంగాణ ఉద్యమాల ఉరుసు కెళ్లిపోదాం', 'చూడుచూడు నలగొండ.. గుండెనిండ ఫ్లోరైడు బండ' 'స్వేచ్ఛా స్వాతంత్ర్యంకై రణరంగ సమరంలో లాంటి ఎన్నో పాటలు ప్రజాదరణ పొందాయి. ఉద్యమంలో సుమారు 360పాటలు, తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా పని చేసినప్పుడు 227 బతుకమ్మ పాటలు, సాంప్రదాయ గేయాలు రాసి రికార్డు చేసినట్లు చెప్పారు.

లిరిక్ రైటర్‌గా..

కోదారి శ్రీనివాస్ 'వీర తెలంగాణ', 'పోరు తెలంగాణ', 'గ్యాంగ్స్ ఆఫ్ గోపాల్‌పేట' సినిమాల్లో సహ నటుడిగా నటించారు. పోరు తెలంగాణకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఆ మూడింటితో పాటు 'సూరిగాడు సూపర్ గుడ్' సినిమాలకు లిరిక్ రైటర్‌గా పని చేశారు.



అసిస్టెంట్ డైరెక్టర్‌గా..

షార్ట్ ఫిల్మ్

ప్రేమ కథనాలు, ద్వందార్థాల కథనాలతో కాకుండా సమాజానికి మానవతా విలువలు నేర్పేలా ఆయన విలువైన జీవితం, చదువే మలుపు, గంజాయి పంజా, 32 ఆఫ్ ఓవర్, మమతలు మాయమయ్యేనా.. అనే ఎనిమిది షార్ట్ ఫిలింలు తీశారు. ఇంక ఎక్కువగా షార్ట్ ఫిలింలు తీసేందుకు ఆర్థిక వనరులు లేనందున సుమారు 32 సార్ట్ ఫిల్మ్‌లకు మూల కథ అందించినట్టు ఆయన తెలిపారు.

ప్రముఖల పుస్తకాల్లో శ్రీను ప్రస్తావన

తెలంగాణ ఆధునిక సాహిత్యం మూలాలు అన్న పుస్తకంలో ఆయన బయోగ్రఫీ, ఎస్ (ఏసీఈ) యూనివర్సిటీ ముద్రించిన సొసైటీ కల్చర్, హెరిటేజ్ ఆర్ట్ అండ్ లిటరసీ ఆఫ్ టీఎస్ అన్న ఇంగ్లీష్ పుస్తకంలో శ్రీను గురించి రాశారు. ప్రముఖ కవి అందెశ్రీ రాసి ముద్రించిన నిప్పుల వాగు పుస్తకంలో కోదారి శ్రీనువి 14పాటలు అచ్చయ్యాయి. అంబటి వెంకన్న అలుగెల్లిన పాటలు, గద్దర్ పాటల దార, కవి సాహితీ వేత్త జూలూరి గౌరీశంకర్ ప్రచురించిన మలిదశ తెలంగాణ ఉద్యమ చరిత్ర, పర్యావరణ పరిశీలకుడు వేదకుమార్ ప్రచురించిన ఒక్కేసి పువ్వేసి పుస్తకంలో శ్రీనువి అనేక ఉద్యమ పాటలు ముద్రించారు.

అందుకున్న అవార్డులు

విక్రం ఆర్ట్ క్రియేషన్స్ ద్వారా 2012లో జానపద కళారత్న, 2014లో తెలంగాణ ఎన్ఆర్ఐ అసోసియేషన్(తానా) ద్వారా ఉద్యమ గొంతుక, 2017లో అప్పటి సీఎం కేసీఆర్ నుంచి తెలంగాణ ఉద్యమ రచయిత, ప్రపంచ తెలుగు మహాసభల్లో పురస్కారం, 2018లో జనగామ కల్చరల్ ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమ కవి గాయకుడు, 2025లో సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ గద్దరన్న ఐకాన్ అవార్డు అందజేసింది.

నాలుగేళ్లలో ఐదు పెళ్లిళ్లు

● నిత్య పెళ్లికుమారుడి అరెస్టు ● ఐదుగురిని మోసగించిన కడప వాసి



సోమవరపు సురేంద్ర

భువనగిరి రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నాలుగేళ్లలో ఐదుగురిని వివాహమాడి మోసం చేసిన నిత్య పెళ్లి కుమారుడిని యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. భువనగిరి పట్టణ సీఐ రమేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడపకు చెందిన సోమవరపు సురేంద్ర 2021లో క్రిస్టియన్ మ్యాట్రిమోని ద్వారా భువనగిరికి చెందిన ఓ యువతికి పరిచయమయ్యాడు. మైనింగ్ వ్యాపారం చేస్తున్నానని, కన్సల్టెన్సీ నడుపుతున్నానని, తనకు పెట్రోల్ బంక్ ఉందని నమ్మబలికి రూ.15లక్షల నగదు, 30తులాల బంగారం తీసుకుని వివాహం చేసుకున్నాడు. హైదరాబాద్‌లో కాపురం పెట్టిన సురేంద్ర తరచూ డబ్బులు, ఇంటి డాక్యుమెంట్లు ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడు. కడపకు తీసుకువెళ్లకపోవడం, భర్త ప్రవర్తనపై విసుగు చెందిన ఆమె 2023 సెప్టెంబరు 14న ప్రశ్నించటంతో మీతో నాకు ఎలాంటి సంబంధం లేదని మెసేజ్ పెట్టి ఆమె నెంబర్‌ను బ్లాక్ చేసి వెళ్లిపోయాడు. దీంతో ఆమె భువనగిరిలోని పుట్టింటికి చేరుకుంది. సురేంద్ర అప్పటికే కృష్ణవేణి అనే యువతిని వివాహం చేసుకుని రూ.12లక్షలు కట్నంగా తీసుకుని మోసం చేసి రూ.7లక్షలకు రాజీ చేసుకున్నాడు. భర్త కోసం కృష్ణవేణి భువనగిరిలోని యువతికి ఇంటికి రావడంతో ఆమె తల్లిదండ్రులు రూ.6లక్షలు చెల్లించారు. ఈ ఘటనపై గత ఏడాది ఆగస్టు 6వ తేదీన భువనగిరి యువతి ఫిర్యాదు చేయటంతో పోలీసులు ప్రత్యేక బృందంతో దర్యాప్తు ప్రారంభించారు. సురేంద్ర ఐదుగురిని వివాహం చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. మధ్యవర్తి జూపల్లి కిరణ్‌కుమార్ ద్వారా మరో మహిళ శైలజను వివాహం చేసుకుని రూ.2.50లక్షలు తీసుకున్నాడని, విజయవాడకు చెందిన రత్నకుమారిని వివాహం చేసుకుని రూ.2లక్షలు తీసుకున్నాడని, 2017లో కరీంనగర్‌కు చెందిన మరో యువతిని వివాహం చేసుకుని 2020లో ఆమెకు విడాకులు ఇచ్చినట్లు విచారణలో గుర్తించారు. మంగళవారం భువనగిరికి వచ్చిన సురేంద్రను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపెట్టినట్లు భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేశ్ తెలిపారు.

విద్యార్థినులు, మహిళలకు రక్షణ కల్పించాలి



సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత

నల్లగొండ రూరల్, నవంబరు25(ఆంధ్రజ్యోతి): మహిళలు, విద్యార్థినిలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత అన్నారు. స్థానిక యూటీఎఫ్ భవనంలో మంగళవారం జరిగిన సదస్సులో మాట్లాడారు. విద్యార్థినులు, మహిళలపై హత్యాచారాలు, లైంగిక వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరిగే దాడులకు వ్యతిరేకంగా విద్యార్థులపై జరిగే లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా సంఘం పోరాడుతోందన్నారు. విద్యార్థులు అధ్యయనం, పోరాటంతో ముందుకు సాగాలన్నారు. నిర్భయ చట్టాలు వచ్చినా, అధికార పార్టీ నాయకులకు చుట్టాలుగా మారాయి తప్ప మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని జూనియర్ కళాశాలు, గురుకుల పాఠశాలు, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కుంచం కావ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, నాయకులు కుర్ర సైదానాయక్, అంజలి, మమత, సావిత్రి, రేణుకా, మనిషా తదితరులు పాల్గొన్నారు.

వృద్ధదంపతుల ఫిర్యాదుపై ఆర్డీవో విచారణ

● ఆస్తులు తీసుకొని తమను పట్టించుకోవడం లేదని 'ప్రజావాణి'లో ఫిర్యాదు ● విచారణ నిర్వహించిన ఆర్డీవో

ఆలేరు రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఆస్తులు తీసుకొని, తమ యోగక్షేమాలు పట్టించుకోవడం లేదని యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ వృద్ధ దంపతులు ఈ నెల 24వ తేదీన కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై 'మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. మాకు మీరే దిక్కు సారూ' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో మంగళవారం ప్రచురితమైన వార్తకు భువనగిరి ఆర్డీవో, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కృష్ణారెడ్డి స్పందించారు. ఆలేరు తహసీల్దార్ ఆంజనేయులుతో కలిసి మంగళవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఉంటున్న ధర్మ సోమిరెడ్డి రమణమ్మ దంపతులను కలుసుకొని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సోమిరెడ్డి రమణమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉండగా, పెద్ద కుమారుడు ధర్మా నర్సింహారెడ్డి, ఆలేరు మండలం గుండ్లగూడెంలోని సీఎస్ఐ పాఠశాలలో ఏవో టీచర్‌గా విధులు నిర్వహిస్తూ రెండేళ్ల క్రితం రిటైర్డ్ కాగా, చిన్న కుమారుడు ధర్మ గోవర్ధన్‌రెడ్డి వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగి స్తున్నాడని తెలిపారు. వీరికి 14ఎకరాలు ఉండగా ఇద్దరు కుమారులకు సోమి రెడ్డి రమణమ్మ దంపతులు ఆరు ఎకరాల చొప్పున ఇద్దరికీ రిజిస్ట్రర్ చేసి, తమవద్ద రెండు ఎకరాలు ఉంచుకున్నారని తెలిపారు. ఇద్దరు కుమారులు తమను సరిగా చూడడం లేదని కలెక్టరేట్‌లో ఈ నెల 24వ తేదీన జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆస్తులు తీసుకొని, తమ యోగ క్షేమాలు పట్టించుకోని కుమారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వృద్ధ దంపతులు ఆర్డీవోను కోరారు. తాము వారికి రిజిస్టర్ చేసిన 12ఎకరాల భూమిని రద్దు చేసి తమకు ఇవ్వాలని కోరారు. ఇరువురి వాదనలు విన్న ఆర్డీవో శనివారం తమ కార్యాలయానికి వచ్చి తమ వాదనలు వినిపించాలని కుమారులను ఆదేశించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



వృద్ధ దంపతులతో మాట్లాడుతున్న ఆర్డీవో కృష్ణారెడ్డి

అక్కలాయిగూడెం పాఠశాలలో చెట్ల నరికివేత

● ఫిర్యాదు చేసిన పర్యావరణ ప్రేమికుడు ● విచారణకు ఆదేశించిన డీఈవో ● జరిమానా విధించిన అటవీశాఖ అధికారులు

నల్లగొండ క్రైం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాకేంద్రం సమీపంలోని గంధవారిగూడెంలో ఉన్న అక్కలాయిగూడెం జడ్పీహెచ్‌ఎస్‌లో అనుమతులు లేకుండా దాదాపు 35సంవత్సరాల కింద నాటిన వేపచెట్లను నరికివేశారు. పాఠశాల కమిటీ తీర్మానం మేరకు చెట్లను విక్రయించామంటూ ప్రస్తుతం తమ వాదన వినిపించడం అనుమానానికి తావిస్తోంది. ఎలాంటి అనుమతులు లేకుండా, పర్యావరణ, ఆటవీ, రెవెన్యూ చట్టాల నిబంధనలు పాటించకుండా పాఠశాల ఉపాధ్యాయులు వేప చెట్లను విక్రయించారు. పాఠశాలలో ఆ చెట్లను విక్రయించాల్సిన అవసరం లేకున్నా, డబ్బుల కోసమే విక్రయించారా? లేక ఎక్కడైనా సొంత గృహ నిర్మాణాల కోసం వేపచెట్లను నరికించి కట్టెలు తరలించారా అనేది తేలాల్సి ఉంది. దాదాపు 10చెట్లకు పైగా విక్రయించారని తెలుస్తోంది. మరికొంత మంది ఆరు చెట్లను విక్రయించారని పేర్కొంటున్నారు. చెట్లను కొట్టివేసిన ఆనవాళ్లు తెలియకుండా వేర్లతో సహా ఎక్సకవేటర్‌తో తీయించి అక్కడ మట్టితో చదును చేయించారు. అయితే ఈ విషయాన్ని గమనించిన స్థానికుడైన ఓ పర్యావరణ ప్రేమికుడు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు సీఎస్‌కు, ఫారెస్టు అధికారులకు, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు. రెండో శనివారంతో పాటు ఆదివారం రోజు చెట్లను నరికి విక్రయించినట్లు సమాచారం. వేప చెట్లను నరకడం, వాల్టా చట్టానికి విరుద్ధంతో పాటు 2002 సంవత్సరం ఆటవీ చట్టాల ప్రకారం అనుమతి లేకుండా వేప చెట్లను నరకడం, విక్రయించడాన్ని నిషేధించారు. వేప చెట్లను నరకాలంటే అటవీ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. చట్టాలను ఉల్లంఘించి పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ విక్రయించడం, చెట్లను కొనుగోలు చేయ డం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదిలా ఉంటే జిల్లా ఫారెస్ట్ అధికారి నాగభూషణం తన సిబ్బందితో కలిసి అక్కలాయిగూడెం ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. వేప చెట్లను కొనుగోలు చేసిన వారికి ఆటవీ శాఖ చట్టాల ప్రకారం రూ.30,300లను జరిమానా విధించి కేసు నమో దు చేశారు. పాఠశాలలో చెట్ల నరికివేత, విక్రయించిన వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి విచారణ అధికారిగా నార్కట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములును నియమించారు.



పాఠశాల ఉన్న మొద్దు

రోడ్డు ప్రమాదంలో మోటర్ మెకానిక్ మృతి

మిర్యాలగూడ అర్బన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ మోటార్ల మెకానిక్ మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్ వద్ద మంగళవారం జరిగింది. స్థానికులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లకు చెందిన గొర్ల నాగేశ్వరరావు(55) వ్యవసాయ మోటారు వైడింగ్ అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసేందుకు ద్విచక్రవాహనంపై మిర్యాలగూడకు వస్తున్నాడు. మార్గం మధ్యలో అవంతీపురం వద్ద పేరెల్లి చందు తన ద్విచక్ర వాహనాన్ని వేగంగా వచ్చి ఢీకొనడంతో నాగేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డాడు. నాగేశ్వరరావును చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. నాగేశ్వరరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుడు అభిరామ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

కోదాడ రూరల్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. రూరల్ ఎస్ఐ గోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన కొప్పోజు బ్రహ్మాచారి(55) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి సిమెంట్ లోడు దించి రామాపురానికి వెళ్తుండగా, మార్గమధ్యలో కూచిపూడి గ్రామశివారు మూలమలుపు వద్ద లారీ అదుపుతప్పి రోడ్డుపక్కన చెట్టును ఢీకొంది. దీంతో బ్రహ్మాచారి తీవ్రంగా గాయపడడంతో ఖమ్మంలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు.

మత్స్యకారుల వలకు చిక్కిన కొండచిలువ

నార్కట్‌పల్లి, నవంబరు 25,(ఆంధ్రజ్యోతి): చెరువులో చేపల కోసం మత్స్యకారులు వేసిన వలలో కొండచిలువ చిక్కింది. దీంతో మత్స్యకారులు అటవీ అధికారులకు సమాచారమివ్వగా వారు వచ్చి కొండచిలువను స్వాధీన పర్చుకున్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని తొండ్లాయి చెరువులో చేపల పట్టేందుకు గాను మత్స్యకారులు చెరువులో వల విసిరారు. నీటిలో నుంచి వలను లాగిచూడగా సుమారు ఏడు అడుగుల పొడవైన కొండ చిలువ వలకు చిక్కింది. దీంతో వెంటనే అటవీ అధికారులకు వారు సమాచారమిచ్చారు. దీంతో ఎఫ్ఎస్ఓ మల్లేశ్, ఎఫ్‌బీఓ భవానిలు స్నేక్ క్యాచర్ దిగ్నేశ్‌తో కలిసి తొండ్లాయి చెర్వు వద్దకు వచ్చారు. వలలో చిక్కిన కొండచిలువను ఓ బస్తాలో వేసి దానిని ఇదే మండలంలోని చౌడంపల్లి పరిధిలో గల అటవీక్షేత్రం (ఫారెస్టు బ్లాక్)లో వదిలేశారు.

ఆటో బోల్తా.. తండ్రి, కుమారుడికి గాయాలు

చౌటుప్పల్ రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జాతీయ రహదారిపై అదుపు తప్పి ఆటో పల్టీ కొట్టిన సంఘటనలో తండ్రి, కుమారుడికి గాయాలయ్యాయి. చిట్యాల మండలం నేరడ నుంచి సాయికుమార్ కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు ఆటోలో వెళ్తుండగా కొయ్యలగూడెం వద్ద డివైడర్‌ను ఆటో ఢీకొట్టి పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో తండ్రి సాయికుమార్, దేవన్ష్ గాయపడ్డారు. చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక లారీ పట్టివేత

కోదాడ రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం అనసాగరం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ వేల్పుల నరేష్ నందిగామ సమీపంలో గల కాంచాలలో ఇసుక లోడ్ చేసుకుని హైద్రాబాద్‌కు తరలిస్తున్నాడన్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం పట్టుకుని లారీ డ్రైవర్, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

చర్యలు తీసుకోవాలి

నల్లగొండ రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రైతులవద్ద తప్పుడు తుకాలతో కొనుగోలు చేసే ప్రైవేట్ వ్యాపారులు, దళారులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి అన్నారు. నల్లగొం డ జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. పత్తి పంటను భారీ పెట్టుబడులతో పండించిన రైతులు సీసీఐ కేంద్రాలకు తీసుకువెళ్ళినప్పుడు తేమ శాతం, నాణ్యత పేరుతో అధికారులు అనేక నిబంధనలు విధించడం రైతులకు శాపంగా మారిందన్నారు. సీసీఐ కేంద్రాల వద్ద రైతులు వారాల తరబడి నిరీక్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బీరెడ్డి సత్తిరెడ్డి, జిల్లా కోశాధికారి గజ్జి రవి, నర్సయ్య, బొమ్మిడి నగేష్ పాల్గొన్నారు.

సేవా స్ఫూర్తితో..



సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని 34వ వార్డులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దారి కొట్టుకుపోయింది. ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతుండడంతో కాంగ్రెస్ నాయకుడు గందం పాండు స్పందించి తన సొంత ఖర్చులతో మట్టి తొలించారు. ఎక్స్‌కవేటర్ సాయంతో రహదారి చదును చేయించారు. అదేవిధంగా డ్రైనేజీ పూడిక కూడా తీయించారు. గతంలోనూ అదే ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం, విద్యుత్ స్తంభాలు, వేయించి ప్రజల ఇబ్బందులను తీర్చినట్లు గుర్తుచేశారు.

● ఆంధ్రజ్యోతి, కోదాడ,

అనుమానాస్పద స్థితిలో కూలీ మృతి



పత్తిమిల్లులో విచారణ నిర్వహిస్తున్న పోలీసులు జలాలు(ఫైల్)

మునుగోడు రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పత్తిమిల్లులో పనిచేసే కూలీ మృతి అనుమానాస్పదస్థితిలో మృతిచెందాడు. ఆ సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని కొంపెల్లి వేంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ జై బిందు కాటన్‌మిల్లు మంగళవారం జరిగింది. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్రలోని నాందేడ్ పరిధిలోని సిలోని గ్రామానికి చెందిన ముస్తఫా జాఫర్ సాప్ జలాలు(30) పత్తి మిల్లులో పనిచేసేందుకు 15 రోజుల క్రితం వచ్చాడు. సోమవారం పనికి రాకుండా తోటి కార్మికుడు శార్దుల్‌తో కలిసి మండలకేంద్రంలో మద్యం సేవించి వచ్చిన ముస్తఫా జాఫర్ సాప్ జలాలు మిల్లులో మరో కార్మికుడితో గొడవ పడిన తర్వాత రూములో నిద్రించకుండా మిల్లులో నిల్వ చేసి ఉన్న పత్తిలో శార్దుల్‌తో కలిసి నిద్రించాడు. మిల్లులో జేసీబీ ఆపరేటర్ పత్తిని కుప్పకుట్టే సమయంలో పత్తిపై నిద్రిస్తున్న శార్దుల్ నిద్ర లేచాడు. కానీ ముస్తఫా జాఫర్ సాప్ జలాలును గమనించలేదు. జలాలు సోమవారం ఉదయం పనిలోకి రాకపోవడంతో తోటి కార్మికులు వెతికారు. అతని జాడ దొరకలేదు. ఇక్కడే ఉండొచ్చని జేసీబీతో పత్తి ఎత్తుతుండగా జలాలు మృతదేహం కన్పించింది. విషయం తెలుసుకున్న చండూరు సీఐ ఆదిరెడ్డి, మునుగోడు తహసీల్దార్ నరేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనుమానం ఉన్న శార్దుల్, సుర శ్రీశైలంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పంచనామా చేసేందుకు మృతదేహాన్ని తీస్తుండగా జలాలు సోదరి రిజ్వాన అడ్డుకుంది. తమ తల్లిదండ్రులు వచ్చేంతవరకు మృతదేహాన్ని ముట్టుకుంటే తాము కూడా ఇక్కడే చచ్చిపోతామని చెప్పింది. న్యాయం చేస్తామని అధికారులు మృతుడి కుటుంబానికి నచ్చచెప్పేందుకు ప్రయత్నించినా మృతదేహాన్ని తీయనివ్వలేదు.



పొంచిఉన్న ప్రమాదం..



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం స్టేజీ సమీపంలో జివ్విగూడెం, వెళ్లే దారిలో ఎండిన చెట్లు ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు కూలుతుందోనని వాహనదారులు భయపడుతున్నారు. గాలి, దుమారం వస్తే కూలిపోయే స్థితిలో ఉంది. జూనుతుల నుంచి మైలాపురం, పాల్వాయి గ్రామాలకు వెళ్లే రహదారుల వెంట సుమారు 15చెట్ల వరకు ఎండి కూలిపోయే దశలో ఉన్నాయి. భారీ చెట్లు కూలితే రాకపోకలకు అంతరాయంతోపాటు ప్రమాదం జరిగే ఆస్కారముంది. ఆ చెట్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ●ఆంధ్రజ్యోతి, గుర్రంపోడు

వందేభారత్‌కు అదనపు బోగీలు

● నేటి నుంచి అమర్చనున్న రైల్వే శాఖ



మిర్యాలగూడ టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతికి వెళ్లే భక్తు లకు రైల్వేశాఖ ప్రయాణికులకు శుభ వార్త చెప్పింది. సికింద్రాబాద్ నుంచి నల్లగొండ, మిర్యాలగూడ స్టేషన్ల మీదుగా తిరుపతికి వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నంబర్ (20701/ 20702)కు అదనపు బోగీలు అమర్చనుంది. ఇప్పటి వరకు 16 బోగీల(ఏసీ చైర్ కార్-14, ఎగ్జిక్యూటివ్ క్లాస్- 2)లో ప్రయాణికులను తరలిస్తున్న వందే భారత్ ట్రైన్ మరో 4 అదనపు బోగీలతో పరుగు లెట్టనుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ సూపర్ పాస్ట్ రైలులో అదనపు బోగీలను శాశ్వత ప్రాతి పదికన ఏర్పాటు చేయడంపై ఉమ్మడి జిల్లా ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమయ పాలన, స్టేజీల్లో ఎలాంటి మార్పు లేదని, బుధవారం నుంచి అందుబాటులోకి వచ్చే అదనపు బోగీల సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు కోరారు.

సబ్ మార్కెట్ యార్డు ప్రారంభమెప్పుడో?

» రూ.1.70 కోట్లతో మాంద్రలో ఏర్పాటు
» సబ్ మార్కెట్ కార్యాలయం, షెడ్డు నిర్మాణం పూర్తి
» యార్డు ప్రారంభానికి అదనపు గోదాం మంజూరుతో ముడి?

నార్కట్‌పల్లి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రైతుల సౌకర్యార్థం నార్కట్‌పల్లి మండలం మాంద్రలో నూతనంగా నిర్మించిన సబ్ మార్కెట్ యార్డు ప్రారంభానికి నోచుకోవడం లేదు. రైతులు తాము పండించిన పంటలను గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం లేదా నిల్వ చేసుకోవడం కోసం వీలుగా చేపట్టిన సబ్ మార్కెట్ యార్డు నిర్మాణం దాదాపు పూర్తయినా ఎందుకో పాలకులు యార్డు ప్రారంభంపై దృష్టి పెట్టడం లేదు. ఆర్నెళ్ల క్రితం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం పదవీ ప్రమాణ స్వీకారం సమయంలోనే ఈ సబ్‌మార్కెట్ యార్డును కూడా ప్రారంభిస్తారని భావించినా చేయలేదు. ప్రతిపాదనలో ఉన్న అదనపు గోడౌన్ మంజూరుతో ముడిపెట్టి సబ్ మార్కెట్ యార్డు ప్రారంభాన్ని వాయిదా వేస్తున్నారని తెలిసింది. దీంతో ప్రస్తుతం ఈ యార్డును ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంగా రైతులు వినియోగించుకుంటున్నారు.



మాంద్రలో నిర్మించిన సబ్ మార్కెట్ యార్డు కార్యాలయం

రూ.1.70 కోట్ల మార్కెట్ నిధులతో నిర్మాణం

నార్కట్‌పల్లి మండలం ప్రస్తుతం చిట్యాల వ్యవసాయ మార్కెట్ పరిధిలో కొనసాగుతుంది. చిట్యాల మండలానికి చెందిన 8 గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ కమిటీలో ఉండగా నార్కట్‌పల్లి మండలానికి చెందిన అన్ని గ్రామాలు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీలోనే ఉన్నాయి. నార్కట్‌పల్లిలో వ్యవసాయ ఉప మార్కెట్ కమిటీ (అద్దె) కార్యాలయం కూడా ఉంది. అయితే నార్కట్‌పల్లి మండలంలో సబ్ మార్కెట్ యార్డు నిర్మించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆ ప్రయత్నాల కొనసాగింపుగానే దాదాపు 15 సంవత్సరాల అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎట్టకేలకు సబ్ మార్కెట్ యార్డు మంజూరైంది. మండలంలోని మాంద్ర గ్రామంలో దీనిని ఏర్పాటు చేశారు. సుమారు రూ.1.70కోట్ల అంచనాతో చేపట్టిన మార్కెట్ యార్డుకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అప్పటి మంత్రి జగదీష్‌రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. కానీ మార్కెట్ యార్డు నిర్మాణ పనులు పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో రైతుల తమ పంట ఉత్పత్తుల విక్రయానికి బహిరంగ మార్కెట్ వ్యాపారులనే ఆశ్రయిస్తున్నారు.

గోదాము కోసమే ఆలస్యం?

సుమారు 4.11 ఎకరాల విస్తీర్ణంలో సబ్ మార్కెట్ యార్డు కార్యాలయం, 100/40 విస్తీర్ణంలో ఉండే కవర్ షెడ్డు, ప్రహారీ, రైతుల కోసం టాయ్‌లెట్ బ్లాక్‌ను నిర్మించారు. అంతర్గత రోడ్లను వేయాల్సి ఉంది. అయితే ఈ సబ్‌మార్కెట్ యార్డులో గోడౌన్ మంజూరు చేయించి ప్రారంభించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సంకల్పించినట్లు తెలిసింది. సుమారు 2500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణం కోసం నాబార్డుకు ప్రతిపాదనలు పంపారు. మంజూరు కాగానే అటు సబ్‌మార్కెట్ యార్డుకు ప్రారంభం ఇటు గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన ఇలా ఏకకాలంలో చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం



మాంద్రలో సబ్ మార్కెట్ యార్డును చిట్యాల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంతో పాటు ప్రారంభిస్తారని అనుకున్నాం. కానీ కొన్ని కారణాలతో వాయిదా పడింది. సబ్ మార్కెట్ యార్డు ప్రారంభోత్సవ విషయాన్ని మరోసారి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా. త్వరలో అది ప్రారంభించి రైతులకు అందుబాటులో వచ్చేలా పాలకవర్గం తరఫున కృషి చేస్తా.

- నర్రా వినోదమోహన్‌రెడ్డి, చైర్‌పర్సన్, చిట్యాల మార్కెట్ కమిటీ

సబ్ మార్కెట్ యార్డును ప్రారంభించాలి



మాంద్రలో నిర్మించిన సబ్ మార్కెట్ యార్డును వెంటనే ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి. అదేవిధంగా మరికొన్ని నిధులను మంజూరు చేసి అదనపు షెడ్డులతో రైతులకు సౌకర్యంగా మార్చాలి. చిట్యాల వ్యవసాయ మార్కెట్ నుంచి వేరుచేసి నార్కట్‌పల్లి సబ్ మార్కెట్‌ను మార్కెట్‌గా ప్రభుత్వం గుర్తించాలి. ఆ దిశగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కృషి చేయాలి.

-నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, నార్కట్‌పల్లి

సాగర్ సమాచారం



పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం	582.60 అడుగులు
ఎడమకాల్వకు నీటి విడుదల	4,160 క్యూసెక్కులు
కుడికాల్వకు	9,500క్యూసెక్కులు
విద్యుత్ కేంద్రం ద్వారా	12,586 క్యూసెక్కులు
సాగర్‌కు నీటి రాక	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	1,800 క్యూసెక్కులు
వరద కాల్వ	నిల్
అవుట్‌ఫ్లో	28,046 క్యూసెక్కులు
మొత్తం గేట్లు	నిల్

- నాగార్జునసాగర్

పులిచింతల ప్రాజెక్టు



పూర్తిస్థాయి నీటి నిల్వ	45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	43.0123 టీఎంసీలు
నీటి రాక	3,000 క్యూసెక్కులు
నీటి విడుదల	2,000 క్యూసెక్కులు

- చింతలపాలెం

మూసీ నీటిమట్టం



పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం	644.20 అడుగులు
నీటి రాక	722.10 క్యూసెక్కులు
నీటి విడుదల	1031.04 క్యూసెక్కులు

- కేతేపల్లి

శాలిగౌరారం ప్రాజెక్ట్

పూర్తిస్థాయి నీటి మట్టం	21 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం	20 అడుగులు
నీటి రాక	నిల్
నీటి విడుదల	నిల్

-శాలిగౌరారం

అయ్యప్ప మాలధారుడి ఆత్మహత్య

● కారు కిస్తీ చెల్లించాలని ఫైనాన్సర్ బెదిరింపులు
● భర్త మృతిని తట్టుకోలేక భార్య ఆత్మహత్యాయత్నం
● సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో విషాదం


నవీన్‌కుమార్ (ఫైల్)

హుజూర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మరో వారం రోజుల్లో ఇరుముడి ధరించి శబరిమల వెళ్లాల్సిన భర్త ఆత్మహత్య చేసుకోగా, భార్య ఆత్మహత్యాయత్నం చేసింది. కారు కొనుగోలుకు తీసుకున్న రుణం చెల్లించకపోవడంతో ఫైనాన్సర్ బెదిరింపులే ఇందుకు కారణమని భార్య ఆరోపించింది. మృతుడి భార్య త్రిష, ఎస్ఐ బండి మోహన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం గ్రామానికి చెందిన పిల్లుట్ల ఆంజనేయులు, కృష్ణవేణి దంపతుల కుమారుడు నవీన్‌కుమార్ (24)హుజూర్‌నగర్‌లోని ఓ దుకాణంలో పనిచేస్తున్నాడు. మేళ్లచెర్వు మండల కేంద్రానికి చెందిన నర్సింహారావు కుమార్తె త్రిషను నాలుగు నెలల క్రితం కులాంతర వివాహం చేసుకున్నాడు. దంపతులు హుజూర్‌నగర్‌లోని సాయిబాబా కాలనీలో ఓ అద్దె ఇంట్లో కిరాయికి ఉంటున్నారు. భర్త ప్రైవేట్ ఫైనాన్స్‌లో సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేయగా, వారికి రూ.4లక్షలు చెల్లించాల్సి ఉంది. చెల్లింపు ఆలస్యం కావడంతో కారును తీసుకువెళతానని ఫైనాన్సర్ బెదిరించాడని నవీన్‌కుమార్ తన భార్య వద్ద మనోవేదనకు గురయ్యాడు. అయ్యప్పమాల ధరించిన నవీన్‌కుమార్ డిసెంబరు 1వ తేదీన శబరిమలకు వెళ్లాల్సి ఉంది. మంగళవారం భార్య త్రిష బయటకు వెళ్లిన సమయంలో తలుపునకు గడియ పెట్టుకుని ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఇంటికి వచ్చే సరికి తలుపు గడియ పెట్టి ఉండటంతో ఇంటి యజమాని సహకారంతో తలుపులను ధ్వంసం చేసి చూడగా, అప్పటికే నవీన్‌కుమార్ మృతిచెందాడు. అయ్యప్ప మాలధారణలోనే నవీన్‌కుమార్ ఆత్మహత్య చేసుకోవడం విషాదం నింపింది. భర్త మృతి చెందడంతో మనోవేదనకు గురైన త్రిష ఇంట్లో ఉన్న బ్లేడ్‌తో గొంతు కోసుకుంది. దీంతో ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తన కుమారుడి మృతిపై అనుమానం ఉందని నవీన్ కుమార్ తండ్రి ఆంజనేయులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నవీన్‌కుమార్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.

జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు మధు

త్రిపురారం నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు నల్లగొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రానికి చెందిన జెర్రిపోతుల మధు ఎంపికయ్యారు. 2026 జనవరిలో మధ్రప్రదేశ్‌లోని భోపాల్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా మధును నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మండల కేంద్రంలో మంగళవారం శాలువాతో సన్మానించారు ఇటీవల నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ జూనియర్ విభాగం పోటీల్లో గోల్డ్ మెడల్, సీనియర్ విభాగంలో సిల్వర్ సాధించాడు. 79 కిలోల విభాగంలో స్నాచ్, 11 5 కిలోల విభాగంతో క్లీన్ అండ్ జెరాక్, 135 కిలోల టోటల్ 250 కిలోల బరువు ఎత్తి ప్రతిభను కనబరిచారు. మధు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్లలో శిక్షణ పొందుతున్నాడు. జాతీయస్థాయిలో మధు ప్రతిభ కనబర్చడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మర్ల చంద్రారెడ్డి, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.


మధును సన్మానిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

లాక్రోస్ రాష్ట్ర జట్టుకు పరమేష్ ఎంపిక

నేరేడుచర్ల, నవంబరు25 (ఆంధ్రజ్యోతి): ఒలంపిక్‌లో నిర్వహించే లాక్రోస్ ఆటకు రాష్ట్ర జట్టుకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్లకు చెందిన మచ్చ పరమేష్ ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లోని పఠాన్‌చెరువులోని మైత్రి గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్ర పోటీల్లో నల్లగొండ జిల్లా జట్టు మొదటి స్థానం దక్కించుకోగా, సూర్యాపేట జిల్లా జట్టు రెండో స్థానం కైవసం చేసుకుంది. సూర్యాపేట జిల్లా జట్టు కెప్టెన్ పరమేష్ తెలంగాణ జట్టులోకి ఎంపికైనట్లు తెలంగాణ లాక్రోస్ కోచ్ భానుచందర్ ప్రకటించాడు. ఈ సం దర్భంగా పరమేష్ స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా జట్టు నుంచి తాను రాష్ట్ర జట్టులో అవకాశం ఆనందంగా ఉన్నది. డిసెంబర్ 5 నుంచి 7వ తేదీ వరకు జమ్మూకాశ్మీర్‌లో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.


ట్రోఫీ గెలుచుకున్న సూర్యాపేట జిల్లా జట్టు

పరమేష్ జట్టుకు ఎంపిక కావడంపై తోటి జట్టు సభ్యులు, తల్లిదండ్రులు రాంబాబు, స్వరాజ్యం, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

● డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లింగయ్య
● ముగిసిన ఖోఖో క్రీడల పోటీలు
● బాల బాలికల్లో ఆదిలాబాద్ ప్రథమ స్థానం


ప్రథమ స్థానం సాధించిన ఆదిలాబాద్ జట్టు

బాలికల విజేతలు
ప్రథమ స్థానం: అదిలాబాద్
ద్వితీయస్థానం:మహబూబ్‌నగర్
తృతీయ స్థానం: నల్లగొండ.

బాలుర విజేతలు
ప్రథమ స్థానం: ఆదిలాబాద్
ద్వితీయ స్థానం: రంగారెడ్డి
తృతీయ స్థానం: నల్లగొండ

చౌటుప్పల్ రూరల్ నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లింగయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బాలబాలికల అండర్-17 ఖోఖో పోటీలు మంగళవారం ముగిశాయి. విజేతలకు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు సులువుగా సాధించవచ్చునని అన్నారు. విద్యార్థి దశ నుంచి క్రీడల్లో రాణించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత క్రీడలను కాపాడుకోవాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో మొదటి సారిగా పంతంగిలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించడం అభినందనీయన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్లులను అభినందించారు. కార్యక్రమంలో డీఈవో సత్యనారాయణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నగోని కృష్ణమూర్తి, ఎంఈవో గురువరావు, నాయకులు బాతరాజు సత్యం, బోయ వెంకట్, కాకి సుందరయ్య, బోయ అంబేద్కర్, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, బోయ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు

యాదగిరిగుట్ట, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్య కల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో అర్చకులు వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు తమలపాకులు, సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాత సేవలతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను పాంచారాత్రగమశాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంలో శ్రీ పర్వతవర్థిని రామలింగేశ్వరస్వామికి ముఖ మండపంలోని స్పటిక మూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.36,56,631 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్.వెంకట్రావు తెలిపారు.


ఆంజనేయస్వామికి హారతి నివేదిస్తున్న అర్చకులు

మట్టపల్లిలో స్తంభోద్భవుడికి విశేష అర్చనలు

మఠంపల్లి,నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మట్టపల్లి లక్ష్మీనృసింహుని ఆలయంలో స్వామి వారికి మంగళవారం విశేష అర్చనలు నిర్వహించారు. ఆలయంలో ప్రాత:కాలార్చనలు పూర్తయ్యాక అర్చకులు మూలవర్యులకు పంచామృతాలతో అభిషేకించారు. పుష్పాలంకరణల అనంతరం స్తంభోద్భవుడికి ఆరె పత్రితో అష్టోత్తర నామార్చనలు,యాగ మండపంలో నారసింహ సుదర్శన హోమం చేపట్టారు. అలాగే క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి సహస్ర నాగవల్లీ దళార్చన జరిగింది. ఉదయం 9:30 గంటలకు లక్ష్మీనృసింహుని పరిణయోత్సవ క్రతువు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఇన్‌చార్జి ఈవో అజ్మీరా జ్యోతి, ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.


కల్యాణతంతు నిర్వహిస్తున్న వేదపండితులు

కొబ్బరికాయల విక్రయ హక్కుకు రేపు బహిరంగ వేలం

మట్టపల్లిలో కొబ్బరికాయ విక్రయ హకు కోసం ఈనెల 27వ తేదీన క్షేత్రంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో అజ్మీర జ్యోతి మగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాటలో పాల్గొనేవారు స్వామివారి పేరున రూ.3 లక్షలు డిపాజిట్ చేసి పాల్గొనాలని, పూర్తి వివరాలకు ఆలయ కార్యాలయానికి సంప్రదించగలరని కోరారు. ఈ వేలం పాట 18 జనవరి 2026 నుంచి 17 జనవరి 2027 వరకు కాలపరిమితి ఉంటుందని పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక


ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ సురేందర్

చింతలపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-14,17 బాల బాలికల సాఫ్ట్‌బాల్ పోటీల కు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్లను సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ ఎంపికకు ఉమ్మడి నల్లగొండ జిల్లాల నుంచి వివిధ పాఠశాలల నుంచి క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చింతలపాలెం తహసీల్దార్ సురేందర్‌రెడ్డి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపికైన బాల బాలికల జట్లు డిసెంబరులో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. కార్యక్రమంలో ఎంఈవో నారపరాజు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ వేములూరి రంగాచారి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. కిరణ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అయితగోని శ్రీనివాస్, వీరన్న, చిర్ర మల్లేష్, దాసరి పృథ్వీరాజ్, వీరేశం, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉస్మాన్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

వస్తు విక్రయ హక్కులకు టెండర్ వేలం

● ఎల్లమ్మ ఆలయానికి పెరిగిన ఆదాయం

కనగల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద ఏడాది కాలానికి వస్తు విక్రయహక్కులను కల్పించుటకు మంగళవారం అధికారులు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. లడ్డు, పులిహోర విక్రయాలకు దామరచర్లకు చెందిన డి.నెహ్రూ రూ.14,14,141లకు వేలం పాడి హక్కులను పొందాడు. గతేడాదితో పోల్చితే ప్రస్తుత వేలంలో ఆలయానికి రూ.2.29లక్షల ఆదాయం పెరిగింది. అదేవిధంగా గాజుల అమ్మకం నల్లగొండ పట్టణానికి చెందిన పి.రవికుమార్ రూ.9.65లక్షలకు వేలం పాడి హక్కులను పొందాడు. గతేడాది కంటే 45 వేల ఎక్కువ ఆదాయం సమకూరింది. దేవస్థానం ఫంక్షన్‌హాల్ నిర్వహణకు దర్వేశిపురం గ్రామానికి చెందిన సత్తయ్య రూ.1 లక్షకు వేలం పాడి హక్కులను పొందాడు. బొమ్మలు, కిరాణం, ఫొటోలు తీయడానికి సరైన వేలం రాలేదు. దీంతో వాటి వేలాన్ని అధికారులు వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలన అధికారి ఏడుకొండలు, ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో అంబటి నాగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు జినుకుంట్ల చంద్రయ్య, గాలి నాగేశ్వర్‌రావు సిబ్బంది నాగరాజు, శ్రీకర్, రవి తదితరులు పాల్గొన్నారు.


వేలం నిర్వహిస్తున్న అధికారులు

ఉపాధి హామీ పనుల పరిశీలన


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నవీన్‌కుమార్

యాదగిరిగుట్ట రూరల్, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను మంగళవారం ఎన్ఐఆర్‌డీ పీఆర్ శిక్షణలో భాగంగా ఛత్తీస్‌ఘడ్ బృందం సందర్శించింది. స్థానిక ఎంపీడీవో నవీన్‌కుమార్ ఈజీఎస్ ద్వారా చేపడుతున్న పనులను బృందానికి వివరించారు. కార్యక్రమంలో ఎంపీఈవో చంద్రశేఖర్, ఏపీవో నర్సయ్య, సాంకేతిక సహాయకులు వెంకటనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

ప్రైవేట్ ఇన్సూరెన్స్‌లకు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలి

నల్లగొండరూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీంలను విషయంలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సం ఘం రాష్ట్ర కార్యదర్శి (సీఐటీయూ) చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ డీసీఎల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మృతి, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం లాంటి పథకాలను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ రూ.346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్‌కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బొంగరాల నరసింహ, జి.నగేష్, కేఎస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న నాయకులు

ఆపదలో ఉన్నాం... ఆదుకోండి

● 'ప్రజావాణి'కి వినతుల వెల్లువ

నల్లగొండ(కలెక్టరేట్), నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో సమస్యల పరిష్కారం కంటి తుడుపు చర్యగానే చెప్పవచ్చు. అవే సమస్యలు... అవే కష్టాలు... వచ్చిన వారే మళ్లీ మళ్లీ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయినా వారి సమస్యకు ఎప్పటికి పరిష్కారం లభిస్తుందోనన్న విషయం మాత్రం తెలియరావడం లేదు. వారం వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని అధికారులను వేడుకుంటున్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం కూడా జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన బాధితుల నుంచి వినతులును స్వీకరించి వాటిలో కొన్నింటిని అక్కడిక్కడే పరిష్కరించగా మరికొన్నింటి సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు లేఖలు రాశారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి తన సమస్యను పరిష్కరించమని నమస్కరిస్తున్న వృద్ధురాలు

ట్రై వీల్స్ వెహికిల్ ఇప్పించండి



నేను దివ్యాంగురాలిని. మాది చాలా నిరుపేద కుటుంబం. అతి కష్టం మీద ప్రస్తుతం డైట్‌లో డీఈడీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. నేను కాలేజీ వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. దీంతో కొన్ని నెలల క్రితం ట్రైవీల్స్ వెహికిల్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. కానీ నాకు ఇంత వరకు మంజూరు కాలేదు. కాలేజీకి వెళ్లి రావడం చాలా ఇబ్బందిగా ఉంది. అన్ని అర్హతలు ఉన్న తనకు ట్రై వీల్స్ వెహికిల్ ఇప్పించి ఆదుకోండి.

- ఎం.అలివేలు, నేరేళ్లపల్లి, నాంపల్లి

ఉపాధి అవకాశం కల్పించండి



మాది నిరుపేద కుటుంబం. నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల నా భర్త అస్వస్థతకు గురై మృతి చెందాడు. దీంతో కుటుంబభారం నాపై పడింది. ఎంఏ బీఈడీ, సోషయాలజీ పూర్తి చేశాను. ప్రస్తుతం ఏ ఉపాధి లేక నిరుద్యోగిగా ఉంటున్నాను. కుటుంబ పోషణ కోసం ఉద్యోగం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన తనకు ఏదైన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పోస్టు ఇప్పించి ఆదుకోండి.

- కె. రజిత, శ్రీనివాస్‌నగర్, మిర్యాలగూడ

న్యాయం చేయండి



మా గ్రా మంలోని సర్వే నెంబర్ 174లో 16.36 ఎకరాల ప్ర భుత్వ భూ మిలో శ్మశానవాటికకు, డంపింగ్ యార్డుకు కేటాయించబడిన భూమిని కొందరు వ్యక్తులు అధికారులతో కుమ్మక్కై దొంగ పట్టాలు చేయించుకొని ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారు. అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ భూములను సర్వే చేయించుకొని ఆక్రమించుంచుకునేందుకు యత్నిస్తున్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి ప్రజా ఉపయోగాలకు వినియోగించేలా చూసి తమకు న్యాయం చేయాలి

- బంటుగూడెం గ్రామస్థులు, అప్పాజీపేట, నల్లగొండ

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



నాకు కొంతకాలం క్రితం కడుపులో నొప్పి రావడంతో స్థా నిక ఆర్ఎంపీ సూచన మేరకు నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆ స్పత్రికి వెళ్లాను. పరీక్షలు చేసి కడుపులోని రెండు సిస్టులతో పాటు హెర్నియా ఉందంటూ ఆపరేషన్ చేశారు. సుమారు. రూ.3.5లక్షల వరకు ఖర్చు వచ్చింది. అయినా కడుపు నొప్పి తగ్గకపోవడంతో తిరిగి మరోసారి స్కానింగ్ తీయించగా కడుపులో ఒక సిస్ట్ వదిలివేయడమే కాకుండా హెర్నియాకు మిస్ ఇన్‌ఫెక్షన్ అయిందని తెలిసింది. సంబంధిత ఆసుపత్రి యాజమాన్యాన్ని నిలదీయగా జరిగిన తప్పు ను ఒప్పుకొని తిరిగి ఆపరేషన్ చేస్తామన్నారు. రేపు మాపు అంటూ నాలుగు నెలలు తిప్పించుకొని చివరకు చేతులు ఎత్తివేశారు. దీంతో నేను హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చే యించుకున్నాను. దీనికి సుమారు రూ.4లక్షల వరకు ఖర్చు వచ్చింది. అయితే ఆపరేషన్ పేరుతో మోసం చేసిన జిల్లా కేంద్రంలోని సదరు ప్రైవేట్ ఆస్పత్రిపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

- కాంసాని జ్యోతి, లింగంపల్లి, పెద్దవూర

సమావేశాన్ని విజయవంతం చేయాలి

మునుగోడు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తిప్పర్తి మండల కేంద్రంలో నవంబరు 30వ తేదీన నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శులు గేరే నరసింహ, నలపరాజు వెంకన్న కోరారు. మంగళవారం మండలంలోని కొంపెల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో సంఘం సమావేశ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం సమావేశాల్లో ప్రభుత్వ విద్య బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారని తెలిపారు. జిల్లాలో ఉన్న 33మండల శాఖలు, టౌన్ శాఖలతో కలిపి మొత్తం 35 శాఖల్లో ఆడిట్ పూర్తి చేసుకొని చర్చల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, పీఆర్సీ సాధనకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెరికె నర్సింహ, బికుమల్ల రాములు, చిట్యాల మండల నాయకులు ఏశమల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



నకిరేకల్‌లో నిరసన తెలుపుతున్న సీపీఐఎంఎల్ నాయకులు

నకిరేకల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): దండకారుణ్యంలో ఆపరేషన్ కగార్, ఆదివాసులపై దాడులను వెంటనే నిలిపివేయాలని సీపీఐఎంఎల్ రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం సైదులు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని కోరుతూ మంగళవారం నకిరేకల్ పట్టణంలో రైతుకూలీ సంఘం, చంద్ర పుల్లారెడ్డి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్ట్ చేసిన మావోయిస్టులను వెంటనే కోర్టులో హాజరు పరచాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని కోరారు. ఎన్‌కౌంటర్ పేరుతో మావోయిస్టులను, ఆదివాసులను హత్య చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎ స్యూ రాష్ట్ర అధ్యక్షుడు దుబ్బ మధు, చంద్ర పుల్లారెడ్డి పార్టీ మండల కార్యదర్శి దుర్గం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించిన భక్తులు



బోనాలతో వస్తున్న భక్తులు

కనగల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ తల్లికి మంగళవారం భక్తులు బోనాలను ఘనంగా సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాలను నెత్తిన ఎత్తి ఊరేగింపుగా వచ్చిన భక్తులు మొదట ఆలయ ప్రదిక్షణలు చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను సమర్పించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

ఆర్యవైశ్య సంఘం పులిహోర పంపిణీ

ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో దర్వేశిపురం ఎల్లమ్మ ఆలయం వద్ద భక్తులకు ప్రతీ మంగళవారం పంపిణీ చేయనున్న పులిహోర ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు పులిహోర ప్రసాదాలను అందించేందుకు ముందుకు వచ్చిన ఆర్యవైశ్య వైశ్య సంఘాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొత్తమాసు ప్రభాకర్, సభ్యులు పాల్గొన్నారు.

చెర్వుగట్టులో మన గుడి -స్వచ్ఛత,పరిశుభ్రత

నార్కట్‌పల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం మన గుడి- స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ సిబ్బంది అంతా ఆలయ పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. మెట్ల మార్గం, పార్కింగ్ స్థలం, గుట్ట కింద విఘ్నేశ్వర్ సదన్ వద్ద పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఈవో సల్వాది మోహన్‌బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే వేముల వీరేశం



మహిళా సంఘాలకు వడ్డీలేని రుణం చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడంతో పాటు మహిళా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లో మంగళవారం మహిళా సంఘాలకు రూ.15.68కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులు, మూసీ ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల, మండలంలోని ఆయన గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్ర పురోగతి సాధించడంతో పాటు సమాజ భవిష్యత్తు తరతరాలకు అండగా ఉంటుందన్నారు. మూసీ ప్రాజెక్టులో 19 లక్షలు, నియోజకవర్గంలోని చెరువుల్లో ఇప్పటివరకు కోటి 5 లక్షల చేపపిల్లలను విడుదల చేశామన్నారు. మూసీ ప్రాజెక్టు కింద 30 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, మూసీ అతిథిగృహాన్ని త్వరలో పునరుద్ధరణ చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. చందుపట్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజితశ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్లు వెలుగు రవి, మెరుగు వెంకన్న, చనగాని వీరయ్య, మత్స్యశాఖ సంఘం నాయకులు అలువాల వెంకటస్వామి, సాదుల నర్సయ్య, కొరివి యాదగిరి, వెంకటనారాయణ, లక్ష్మీనారాయణ, యాదగిరి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మహిళా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ సురేష్‌రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెంలో మహిళలకు ఆయన చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేష్, నాయకులు కర్నాటి కృష్ణ, గంధసిరి, హరినాగరాజు, వడ్లకొండ వెంకన్న, వీటీకే రేణుకాదేవి, డీలర్ నర్సింహ పాల్గొన్నారు.

రైతులకు అనుగుణంగానే చట్టాలు ఉండాలి

● మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



ఏదుప్పలపల్లిలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, నాయకులు

తిప్పర్తి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రైతులకు అనుగుణంగానే రైతు చట్టాలు ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. తిప్పర్తి మండల పరిధిలోని అనిశెట్టి దుప్పలపల్లిలో సోమవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని రైతులతో ముఖాముఖి మాట్లాడారు. 2025 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విత్తనచట్టంలో రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు ముత్తినేని శ్యాంసుందర్ మాట్లాడుతూ రైతు చట్టాలు కేంద్రప్రభుత్వం పరిధిలో కాకుండా ప్రభుత్వం ఆధీనంలో ఉంటే ఏ రాష్ట్రంలోని రైతులకు ఆ రాష్ట్ర ప్రయోజనాలు అందించడం సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రవణ్‌కుమార్, ఏవో సన్నిరాజు, ఉద్యానవనశాఖ అధికారి అనంతరెడ్డి, ఏఈవోలు రజిత, జె.వికాస్, రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో పోటీ చేసేందుకు సీపీఐ సిద్ధం

నాంపల్లి: త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీపీఐ సిద్ధంగా ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.అంజయ్యచారి అన్నారు. నాంపల్లి సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబరు 26వ తేదీన ఖమ్మంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి రమేష్‌యాదవ్, జనంపాట జగన్, నేతాళ్ల రాజు, వెంకటయ్య, సత్తయ్య, సైదులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు నార్కట్‌పల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండలకేంద్రంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్‌స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు కోసం ఉదయం 7నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పట్టణ పరిధిలో వి ద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ చంద్రశేఖర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన రేపు

నార్కట్‌పల్లి: మండలకేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో నూతన నిర్మించిన ఉపాలయంలో సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిష్ఠాన మహోత్సవం ఈనెల 27న నిర్వహించనున్నట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గురుస్వామి బెల్లి వెంకన్న తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

శాలిగౌరారం: మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన బొంత వెంకన్నకు మంజూరైన రూ.60వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

శాలిగౌరారం: మన ఊరు మన బడిలో చేపట్టిన నిర్మాణ పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి కాంట్రాక్టర్లు వినతిపత్రం సమర్పించారు. మన ఊరు మన బడిలో పాఠశాలలో నిర్మించిన పనులకు రెండేళ్లు దాటినా ఇంతవరకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు సకాలంలో చెల్లించక పోవడం వల్ల తాము అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు.

బాల్య వివాహాలతో ఆరోగ్య సమస్యలు

● ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి

చిట్యాలరూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బాలికలకు చిన్నతనంలోనే వివాహాలు చేస్తే అనేక రకాల ఇబ్బందులు తలెత్తుతాయని, ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి అన్నారు. బేటీ బచావో -బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఏపూర్, గుండ్రాంపల్లి గ్రామాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆమె మాట్లాడారు. బాలికలు ఉన్నత విద్యనభ్యసించాలని తద్వారా అన్ని విధాలుగా అవగాహన వస్తుందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినా, పిల్లలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా 1098, 100, 181 టోల్‌ఫ్రీ నంబర్లకు సమాచారమందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి, సునీత, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజమ్మ, ధనలక్ష్మి, హంసమ్మ, లలిత, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: చిన్న వయస్సులోనే వివాహాలు చేసుకుంటే పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ధనమ్మ అన్నారు. మండలంలోని శివన్నగూడ జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలు నిషేధిస్తామని ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శారద సువర్ణ, అనురాధ, యాదయ్య, శ్రీనివాస్, షమీ, బాబు, మమత తదితరులు ఉన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

కట్టంగూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మహిళా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల డిమాండ్ చేశారు. మండలంలోని ముత్యాలమ్మగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ధాన్యాన్ని రైస్ మిల్లుల యజమానులు దిగుమతి చేసుకోకపోవడం వల్లే ఐకేపీ సెంటర్‌లో ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయని అన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పెంజర్ల కృష్ణ, నాయకులు పెంజర్ల సైదులు, చెరుకు జానకి, ప్రవీణ్, లింగస్వామి, జ్యోతి, అరుణ పాల్గొన్నారు.

కుమ్మర సంఘం మండల అధ్యక్షుడిగా రాజు

నార్కట్‌పల్లి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ కుమ్మర సంఘం నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడిగా మిడిదొడ్డి రాజు ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా మిడిదొడ్డి లింగస్వామి, గౌరవాధ్యక్షుడు చేతరాజు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు, కోశాధికారి బొడ్డుపల్లి శంకర్, ఉపాధ్యక్షులు రాచకొండ శంకర్, కొడిమాల చిరంజీవి, ఓరుగంటి సైదులు, రాధారపు నర్సిం హ, కార్యదర్శులు, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మనగోటి వెంకన్న, రాధారపు బిక్షపతి, గంగాధరి వెంకటేశ్వర్లు, నిమ్మనగోటి సత్తయ్య, తా డూరి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ఆదుకోవాలి : పీఎన్ఎం



పీఎన్ఎం మండల మహాసభలో మాట్లాడుతున్న చంద్రమౌళి

మునుగోడు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సమాజ శ్రేయస్సే తమ లక్ష్యంగా వివిధ రంగాల్లో ప్రజలను చైత న్యం చేస్తున్న కళాకారులను ప్రోత్సహించి ఆదుకోవాలని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి కోరారు. మండలకేంద్రంలోని అమరవీరుల భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజానాట్య మండలి డివిజన్ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, వంటెపాక అయోధ్య, ఏర్పుల కవిత, ప్రశాంత్, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష, కార్యదర్శులు బిక్షం, లింగస్వామి, పగిళ్ల యాదయ్య, శ్రీశైలం, ఎల్లయ్య, ముత్తిలింగం, నాగరాజు, ఎల్లయ్య, రాంబాబు, సైదులు, లలిత పాల్గొన్నారు.

'పంచాయతీ'లో సత్తా చాటాలి : బీజేపీ

మునుగోడు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యుల స్థానాల్లో పోటీ చేసి బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పెంబళ్ల జానయ్యయాదవ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలుచేయడంలో విఫలమైందని అన్నారు. ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ అనుబంధ సంఘాల వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోగిన నగారా

(5వ పేజీ తరువాయి)

నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

పోలింగ్ సిబ్బంది నియామకం

గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రతీ పంచాయతీకి ఒక రిటర్నింగ్ అధికారిని నియమించారు. జిల్లా ఎన్నికల ప్రధాన పరిశీలకురాలిగా సీనియర్ ఐఏఎస్, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కొర్ర లక్ష్మి, ఎన్నికల వ్యయ పరిశీలకుడిగా ఆడిట్‌శాఖాధికారి వెంకట ఆదిత్య నియమితులయ్యారు. వీరితో పాటు మైక్రో అబ్జర్వర్లు, జోనల్ అధికారులను నియమించగా, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బృందాలను నియమించారు. జిల్లా వ్యాప్తంగా మూ డు దశల్లో మొత్తం 869 గ్రామపంచాయతీలు 7,494 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రతీ వార్డుకు ఒక పోలింగ్‌స్టేషన్ చొప్పున ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా ప్రతీ పోలింగ్‌స్టేషన్‌కు ఒక పోలింగ్ అధికారి, ఇద్దరు అదనపు సిబ్బందిని నియమిస్తారు.

డివిజన్	జడ్పీటీసీ స్థానం	సర్పంచ్ స్థానాలు	వార్డులు /పోలింగ్‌స్టేషన్లు	పురుషులు ఓటర్లు	మహిళా ఓటర్లు	ఇతరులు	మొత్తం
నల్లగొండ	చిట్యాల	18	180	17,760	17975	0	35,735
నల్లగొండ	కనగల్	31	262	18313	18579	0	36892
నల్లగొండ	కట్టంగూరు	22	206	18,565	18,797	0	37362
నల్లగొండ	కేతేపల్లి	16	160	15136	15947	1	31084
నల్లగొండ	నకిరేకల్	17	160	13283	13558	2	26843
నల్లగొండ	నల్లగొండ	31	270	19166	20063	0	39229
నల్లగొండ	నార్కట్‌పల్లి	29	262	21508	22263	1	43772
నల్లగొండ	శాలిగౌరారం	24	230	19937	20448	3	40388
నల్లగొండ	తిప్పర్తి	26	216	13468	14222	0	27690
చండూరు	చండూరు	19	166	12137	12186	0	24323
చండూరు	గట్టుప్పల్	7	68	7832	7785	0	15617
చండూరు	మర్రిగూడ	18	170	15146	15639	0	30785
చండూరు	మునుగోడు	28	244	18990	19048	0	38038
చండూరు	నాంపల్లి	32	276	17886	18524	1	36411
మొత్తం	14	318	2870	2,29,127	2,35,034	8	4,64,169

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

కట్టంగూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఈ నెల 29న నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఫొటోకు క్షీరాభిషేకం, ప్రభుత్వ ఆస్పత్రుల్లో పండ్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాం, పోగుల నర్సింహ, నాయకులు గడుసు కోటిరెడ్డి, భవాని, దాసరి సంజయ్, పెద్ది బాలనర్సింహ, ప్రసాద్, రాములు, సైదులు, శ్రీను నగేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే 100 పడకల ఆసుపత్రి మంజూరు


నకిరేకల్: నకిరేకల్‌లో పట్టణంలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరైందని మాజీ ఎమ్మెల్యే లింగయ్య అన్నారు. నకిరేకల్‌లో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆసుపత్రి మంజూరై నిర్మాణ పనులు 80శాతం పూర్తయ్యాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రెండేళ్లవుతున్నా పనులు పూర్తి చేయలేదని అన్నారు. వెంటనే ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయన వెంట మునిసిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కౌన్సిలర్ విజయ్, నాయకులు వీరయ్య, నవీన్‌రావు, రాచకొండ వెంకన్న ఉన్నారు.

కాంగ్రెస్‌లో డీసీసీ దుమారం!

(5వ పేజీ తరువాయి)

సీఎం వర్గం కాకపోవడం, రెడ్డి సామాజికవర్గానికి చెందినవాడినవడం, కాంగ్రెస్ నేతలను తాను దూషించకపోవడం, తనకు రాజకీయ వారసత్వం లేకపోవడం వల్లే పదవి ఇవ్వలేదని విమర్శలు గుప్పించారు. అదే సమయంలో మంత్రి వెంకట్‌రెడ్డి తలచుకుంటే తనకు ఆర్టీసీ చైర్మన్ వంటి కీలక కార్పొరేషన్ పదవి ఇప్పించగలరని, పార్లమెంట్ ఎన్నికల సమయంలో నియోజకవర్గ కార్యకర్తలందరీ సమక్షంలో మంత్రి వెంకట్‌రెడ్డి స్వయంగా తనకు ఈ విషయమై హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పదవి రానందుకు బాధలేదని, కానీ అంకిత భావంతో పనిచేసే కార్యకర్తను అధిష్టా నం గుర్తించలేదని ఆరోపించడం సంచలనం సృ ష్టించింది. తాజాగా, సోషల్ మీడియాలో వీడియోల వ్యవహారంపై మంత్రి ఫిర్యాదు చేయడం తో డీసీసీ అధ్యక్ష పదవిపై దుమారం రేగింది. ఈ పరిస్థితుల్లో కీలకమైన డీసీసీ పదవిపై ఎలా ముందుకెళ్లాలనే అంశంలో అధిష్టానం జిల్లాకు చెందిన కీలక నేతలందరి అభిప్రాయాలు, సూచనల మేరకు తుది నిర్ణయం తీసుకుంటుందని, వివాదాలకు తావులేకుండా మంత్రిని నొప్పించకుండా, సామాజికవర్గాల సమతుల్యత దెబ్బతినకుండా మధ్యేమార్గంగా సమస్యను పరిష్కరిస్తుందనే ఆశాభావం కాంగ్రెస్ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 27.5
కనిష్ఠం 16.4
***
ANDHRAJYOTHY



నల్లగొండ
బుధవారం 26 నవంబరు 2025

ధూంధాం నుంచి సినీ ప్రయాణం

- ఉద్యమ, మానవతా విలువలే కోదారి శ్రీనివాస్ పాటలు
- మూడు సినిమాల్లో సహ నటుడిగా, లిరిక్ రైటర్‌గా గుర్తింపు



6

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240



వందేభారత్‌కు అదనపు బోగీలు

నేటి నుంచి అమర్చనున్న రైల్వే శాఖ

7



సబ్ మార్కెట్ యార్డు ప్రారంభమెప్పుడో?

- రూ.1.70కోట్లతో మాంద్రలో ఏర్పాటు
- సబ్ మార్కెట్ కార్యాలయం, షెడ్డు నిర్మాణం పూర్తి
- యార్డు ప్రారంభానికి అదనపు గోదాం మంజూరుతో ముడి?

7

అక్కలాయిగూడెం పాఠశాలలో 6

చెట్లు నరికివేత



పంచాయతీ పోరుకు మోగిన నగారా



- ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మూడు దశల్లో ఎన్నికల నిర్వహణ
- రేపటి నుంచే నామినేషన్లు
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- అమలులోకి ఎన్నికల కోడ్
- డిసెంబరు 11న తొలి దశ, 14న రెండో దశ, 17న చివరి దశ పోలింగ్
- అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన

గ్రామపంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లా అయిన నల్లగొండలో మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. అందుకోసం కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తిచేసింది.

● ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ

జిల్లాలో 33 మండలాల్లోని 869 గ్రామపంచాయతీల్లో 7,494 వార్డులు ఉండగా, వీటికి మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదలైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, నియమావళిని ఎవరు ఉల్లంఘించినా నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికలకు ఈ నెల 27వ తేదీన నామినేషన్ల ఘట్టం మొదలవుతుండగా, డిసెంబరు 17న మూడో దశ పోలింగ్, ఫలితాల వెల్లడి వరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉండనుంది. ఈ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లోని 10,73,506 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల పోలింగ్ ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలకు ముగిస్తారు. అనంతరం అదేరోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఎన్నికల ఫలితాన్ని ప్రకటిస్తారు. ఉపసర్పంచ్ ఎన్నిక సైతం అదే రోజున నిర్వహిస్తారని ఎన్నికల సంఘం షెడ్యూల్‌లో పేర్కొంది.

● మూడు విడతల్లో ఎన్నికలు

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహిస్తారు. మొదటి విడతలో నల్లగొండ, చండూరు డివిజన్లలోని 14 మండలాల్లోని 318 గ్రామపంచాయతీలు, 2,870 వార్డులకు ఎన్నికలు జరుగుతాయి. రెండో విడతలో మిర్యాలగూడ డివిజన్‌లోని 10 మండలాల్లోని 282 గ్రామపంచాయతీలు, 2,418 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. మూడో విడతలో దేవరకొండ డివిజన్‌లోని తొమ్మిది మండలాల్లోని 269 గ్రామపంచాయతీలు, 2,206 వార్డు స్థానాలకు ఎన్నికలు

మిగతా 8వ పేజీలో...

● సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు

జిల్లాలో పోలింగ్‌స్టేషన్లలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ అదనపు పోలీస్ బందోబస్తు వినియోగించాలని నిర్ణయించారు. 652 సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లను గుర్తించగా, 304 సున్నితమైన ప్రాంతాలుగా, మరో 18 అతి సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించారు. ఇక్కడ అదనపు పోలీస్ బలగాలను నియమించడంతో పాటు, రౌడీషీటర్ల బైండోవర్లు, పాతకేసుల నిందితులపై కన్నేసి ఉంచుతామని పోలీస్ అధికారులు తెలిపారు.

● బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు సిద్ధం

ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే జిల్లా యంత్రాంగం బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేసింది. గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు పింక్ రంగు బ్యాలెట్ పత్రాలు, వార్డు మెంబర్ స్థానాలకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశారు. అదేవిధంగా మొత్తం 7,494 బ్యాలెట్ బాక్సులతో పాటు 10శాతం రిజర్వ్ బాక్సులను కూడా అధికారులు అందుబాటులో ఉంచారు.

ఎన్నికల ప్రక్రియ ఇలా..	మొదటివిడత	రెండోవిడత	మూడోవిడత
ఎన్నికల నోటిఫికేషన్	27.11.2025	30.11.2025	03.12.2025
జాబితాల ప్రదర్శన	27.11.2025	30.11.2025	03.12.2025
నామినేషన్ల స్వీకరణ	27.11.2025	30.11.2025	03.12.2025
నామినేషన్లకు గడువు	29.11.2025	02.12.2025	05.12.2025
నామినేషన్ల పరిశీలన	30.11.2025	03.12.2025	06.12.2025
చెల్లిన నామినేషన్ల ప్రకటన	30.11.2025	03.12.2025	06.12.2025
అభ్యంతరాల స్వీకరణ	01.12.2025	04.12.2025	07.12.2025
అభ్యంతరాల పరిష్కారం	02.12.2025	05.12..2025	08.12.2025
నామినేషన్ల ఉపసంహరణ	03.12.2025	06.12..2025	09.12.2025
అభ్యర్థుల ప్రకటన	03.12.2025	06.12.2025	09.12.2025
పోలింగ్ తేదీ	11.12.2025	14.12.2025	17.12.2025
	(ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు)		
ఓట్ల లెక్కింపు	11.12.2025	14.12.2025	17.12.2025
	(మధ్యాహ్నం 2గంటల నుంచి)		
ఉపసర్పంచ్ ఎన్నిక	విజేతలను ప్రకటించిన వెంటనే		

(ఏదైనా కారణంతో నిర్వహించలేకపోతే, మరునాడు నిర్వహిస్తారు)

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంచేస్తే కఠిన చర్యలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎంపీడీవోలు, ఎంపీవోలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మరోసారి అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించాలన్నారు. ప్రధానంగా విద్యుత్, తాగు నీరు, ర్యాంపులు, తదితర సౌకర్యాలు చూడాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, సిబ్బంది విధులను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా, విధులకు హాజరుకాకపోయినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ్ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో డీసీసీ దుమారం!

- కైలాష్‌ను తొలగించాలని మంత్రి వెంకట్‌రెడ్డి డిమాండ్
- అసభ్య పదజాలంతో దుర్భాషలాడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఫిర్యాదు
- మంత్రి ఫిర్యాదుతో పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ



నల్లగొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నల్లగొండ కాంగ్రెస్‌లో డీసీసీ అధ్యక్ష పదవిపై దుమారం చెలరేగింది. డీసీసీ అధ్యక్ష పదవి నుంచి పున్నా కైలాష్ తొలగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సీఎంతోపాటు పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ నేతలకు ఫిర్యాదులు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. తనను, తన కుటుంబీకులను, తల్లిదండ్రులను దూషిస్తూ కైలాష్ మాట్లాడిన వీడియోలను తాజాగా, సోషల్ మీడియాలో వైరల్ చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించిన మంత్రి పీసీసీ అధిష్ఠానానికి వీడియోలు సహా ఫిర్యాదు చేశారు. స్వయంగా మంత్రి వెంకట్‌రెడ్డి ఫిర్యాదు చేయడంతో సీఎం, అధిష్ఠానం ఎలా స్పందిస్తుందనేది ఉత్కంఠగా మారింది. కీలకమైన గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులను ముందుండి నడపాల్సిన డీసీసీ అధ్యక్షుడిని తక్షణమే ఆ పదవి నుంచి తప్పించాలని మంత్రి ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చకు దారితీసింది. ఈ సందర్భంలో అధిష్ఠానం ఎలా వ్యవహరిస్తుందనే అంశంపైనే అందరి దృష్టి నెలకొంది.

పంచాయతీ ఎన్నికల వేళ అయోమయం

పంచాయతీ ఎన్నికలకు ప్రచారం చేయాల్సిన సమయంలో డీసీసీ అధ్యక్ష పదవి నుంచి నూతనంగా నియమితుడైన పున్నా కైలాష్‌ను తప్పించాలని మంత్రి వెంకట్‌రెడ్డి ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చకు దారితీసింది. తన రాజకీయ జీవితంలో కక్షసాధింపు వ్యవహారాలు లేవని, సుదీర్ఘ రాజకీయజీవితంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఎంపీగా గెలిచానని, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యజించిన తనపై, తన కుటుంబసభ్యులపై, తల్లిదండ్రులపైనా అకారణంగా కైలాష్ దుర్భాషలాడారని, ఆ వీడియోలను ఇప్పుడు అసందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తనను, తన కుటుంబీకులను తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని మంత్రి, సీఎం సహా తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ వీడియోలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అయిన అంశంపై పోలీసులకు ఫిర్యా దు కూడా చేస్తానని, అధిష్ఠానం, సీఎం కైలాష్‌ను తక్షణం బాధ్యతల నుంచి తప్పించి, మరోనేతకు అప్పగించాలని మంత్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో డీసీసీ అధ్యక్ష పదవిలో కైలాష్‌ను కొనసాగించే విషయంలో అధిష్ఠానం పునరాలోచన చేస్తుందని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చసాగుతోంది.

మూడు రోజుల్లో మారిన సీన్

రాష్ట్రంలోనే పెద్ద జిల్లా, కాంగ్రెస్ కంచుకోటలాంటి ఈ ప్రాంతంలో డీసీసీ అధ్యక్షుడిపై ఏకంగా కీలకమైన మంత్రి ఫిర్యాదు చేయడంతో సమన్వయంతో పార్టీని ముందుకు నడపడం కష్టమనే భావన వ్యక్తమవుతోంది. డీసీసీ అధ్యక్షుడిగా కైలాష్ నియామకమైన మూడు రోజుల్లోనే సీన్‌మారిపోవడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ రేగింది. కీలకమైన జిలా కావడంతో డీసీసీ అధ్యక్ష పదవికి క్రేజ్ ఏర్పడి, కీలక నేతలు ఈ పదవికి పోటీపడ్డారు. కైలాష్‌తోపాటు చివరి వరకు పోటీపడిన పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తనకి ఛాన్స్ రాకపోవడంపై ఆదివారం నియోజకవర్గ కీలక కాంగ్రెస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన తన అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు,

మిగతా 8వ పేజీలో...



వేములపల్లి మండలంలో గృహ ప్రవేశంలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాంగ్రెస్‌తోనే బడుగుల అభ్యున్నతి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి, మాడ్గులపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అన్నపరెడ్డిగూడెం, మాడ్గుల పల్లి మండలంలోని పోరెడ్డిగూడెం గ్రామాల్లో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ, గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌ల పేర్లతో కోట్ల రూపాయలను దండుకుందేగానీ ఏ ఒక్క నిరుపేదకు ఇంటిని అందించిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను, వడ్డీ లేని రుణాలు అందించిందన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్లు హేమలత, సరోజ, ఎంపీడీవోలు జితేందర్‌రెడ్డి, వంశీ, హౌసింగ్ ఏఈ సంకీర్తన, నాయకులు జూలకంటి సైదిరెడ్డి, చిరుమర్రి కృష్ణయ్య, మాలి కాంతారెడ్డి, రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, పల్లా వీరయ్య, సోమమ్మ, అశోక్, సందీప్, నగేష్, గిరి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

డీఎంహెచ్‌వో శ్రీనివాస్



వేంకటేశ్వరనగర్ పల్లె దవాఖానాను తనిఖీచేస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

చింతపల్లి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని వేంకటేశ్వరనగర్ పల్లె దవాఖానాతో పాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేశ రవి, పీహెచ్‌సీ వైద్యాధికారి వంశీకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ బాదేపల్లి స్వప్న, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

డీఈవో భిక్షపతి



లెంకలపల్లి పాఠశాలలో విద్యార్థిని సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో భిక్షపతి

మర్రిగూడ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన చేయాలని డీఈవో భిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని లెంకలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మూడో తరగతి గదిలో విద్యార్థితో ఆంగ్ల పదాలు రాయించి, వాటిని చదివించి వాటి అర్థాలను రాబట్టారు. ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈవో వెంట ఎంఈవో బిట్టు శ్రీనివాస్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు యాదయ్య, తదితరులు ఉన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

కలెక్టర్ ఇలా తిపాఠి

మిర్యాలగూడ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.10.10కోట్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళాభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. మిర్యాలగూడలో పెట్రోల్ బంక్ నిర్వహణకు స్థలం చూడాలని, మహిళా సంఘాల కోసం ప్రత్యేకించి భవన నిర్మాణానికి స్థలం చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో మహిళలకు రైస్ మిల్లుల నిర్వహణ అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎమ్మెల్యే సతీమణి మాధవి, తదితరులు పాల్గొన్నారు.



నిరాశ్రయులకు ప్రభుత్వం అండ

నిరాశ్రయులకు ప్రభుత్వం అండగా ఉంటోందని కలెక్టర్ అన్నారు. మంగళవారం వేకువజామున పట్టణంలోని ప్రకాశ్‌నగర్ నిరాశ్రయుల విశ్రాంతి భవనాన్ని ఆమె తనిఖీ చేశారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న సైదిరెడ్డితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిరాశ్రయుల భవనాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుచికర భోజనం, ఆరోగ్య పరీక్షలు, ఇతర సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఆర్థిక క్రమశిక్షణతో ఉండాలి

నల్లగొండ (కలెక్టరేట్): మహిళలు ఆర్థిక క్రమశిక్షణ సాధించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా రూ.26.34 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కాంగ్రెస్‌ను ఓడించి గుణపాఠం చెప్పాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

దేవరకొండ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గుడిపల్లి మండలం జి.భీమనపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆయన ప్రకటించారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో పీఏపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లపు రెడ్డి, నర్సింహ, పరమేష్, రాజశేఖర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.


'జీవో 46తో బీసీలకు తీవ్ర అన్యాయం'



దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న బీసీ నాయకులు

నల్లగొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను వంచిస్తున్నాయని జీవో 46తో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీసీ జేఏసీ చైర్మన్ చక్రహరి రామరాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవో 46 బీసీలకు గుదిబండగా మారిందన్నారు. జిల్లాలో 2019లో బీసీలకు 164 స్థానాలు ఉండగా, ఈ జీవో ప్రకారం 140 స్థానాలు మాత్రమే కేటాయించారన్నారు. తక్షణమే ప్రభుత్వం మార్పు చేర్పులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేశబోయిన శంకర్, చొల్లేటి ప్రభాకర్, కాసోజు విశ్వనాథం, నల్ల సోము మల్లన్న, నకిరేకంటి కాశయ్య, కంది సూర్యానారాయణ, చొల్లేటి రమేష్, వాడపల్లి సాయిబాబా, నల్ల మధు, గుంటోజు గోవర్ధన్, పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలి




పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎండీ.సలీం

నల్లగొండటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈనెల 29, 30వ నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం పిలుపునిచ్చారు. మంగళవారం సంఘం జిల్లా మహాసభల పోస్టర్లను ఎలక్ట్రిసిటీ స్టోర్ దగ్గర ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గ హక్కుల కోసం సీఐటీయూ అనేక పోరాటాలు చేసిందన్నారు. ఈనెల 29న పట్టణంలో కార్మిక ప్రదర్శన నిర్వహించనున్నామని, దీనికి పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దండంపల్లి సత్తయ్య, అవుట రవీందర్, అద్దంకి నరసింహ, సైదాచారి, గంజి రాజేష్, ఆవుల అనురాధ, చింతకాయల సంతోష్ కుమార్, జీడిమెట్ల నరసింహ, పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్



ఎరువుల దుకాణాన్ని తనిఖీచేస్తున్న జేడీ శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వ్యాపారులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని పలు దుకాణాలను తనిఖీచేసి స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసిన రైతులు రశీదు తీసుకోవాలన్నారు. నాణ్యతా లోపాలు ఉంటే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చలి వాతావరణం ఉన్నందున రైతులు మరో వారం రోజుల పాటు వరి విత్తనాలు వేయవద్దని సూచించారు. యాసంగికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట ఏడీఏ సైదానాయక్ ఉన్నారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

మాడ్గులపల్లి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి రాష్ట్ర విశ్రాంత జేడీ వీకే.శర్మ, జిల్లా పశువైద్యాధికారి జూలకంటి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెరువుపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 50 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్‌కుమార్, రాంరెడ్డి, యశ్వంత్, సందీప్‌కుమార్, అశోక్, పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

తిరుమలగిరి(సాగర్), నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. స్థానిక కేజీబీవీలో మంగళవారం విద్యార్థినులకు అవగాహన కల్పించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండని ఆడపిల్లలకు వివాహం చేస్తే చట్టరీత్యా శిక్షార్హులు అవుతారని, ప్రభుత్వ పథకాలు వర్తించవని అన్నారు. లింగ వివక్ష చూపినా, భ్రూణహత్యలు చేసినా చర్యలు తప్పవన్నారు. అక్రమ దత్తత, బాల కార్మికులు ఎక్కడైనా కనిపిస్తే 181 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఐసీడీఎస్ నాగమణి, శ్రీదేవి, ఎస్‌వో కవిత, కేజీబీవీ సిబ్బంది ఉన్నారు.

శిశు విక్రయాలకు పాల్పడితే చర్యలు



బాలల పరిరక్షణ కమిటీ లో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్

డిండి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): శిశు విక్రయాలకు పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. శిశు విక్రయాలకు పాల్పడడం నేరమని ఆయన అన్నారు. బాల్య వివాహాలు జరిపే వారికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వర్తించదని తెలిపారు. కార్యక్రమంలో జెల్లా అంజలి, ఏడీ .జహీర్‌బేగ్, కార్యదర్శి జంగయ్య, సూపర్‌వైజర్ రేణుక, రమణ, ప్రధానోపాధ్యాయులు గీతా రెడ్డి, రమారావు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు సత్యవాణి, చంద్రకళ, లావణ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

బాబోయ్ భౌ..భౌ

- గ్రామాల్లో వీధి కుక్కల స్వైహార విహారం.
- గుంపులుగా సంచారం, భయందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు



చింతపల్లి : వీటీనగర్‌లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు (ఫైల్)

(ఆంధ్రజ్యోతి- చింతపల్లి): గ్రామాల్లో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగింది. ఎక్కడ చూసిన వీధి కుక్కలు గుంపులు-గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడులకు పాల్పడుతుండడంతో ప్రతి నిత్యం భయందోళనకు గురవుతున్నారు. దీంతో గ్రామాల్లో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటే ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా చికెన్, మటన్ వ్యాపార దుకాణ యాజమానులతో పాటు దాబా, సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారి సమీపంలో ఉన్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యర్థ పదార్థాలను పడవేస్తుండడంతో అవి తింటూ వ్యాధుల బారిన పడుతున్నాయి. కుక్కలకు తామర గజ్జి వ్యాధి బారిన పడినట్లుగా ప్రజలు ఆరోపిస్తున్నారు.

చింతపల్లి మండలంలో ఇదీ పరిస్థితి...

మండలంలో 34 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రధానంగా గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వేంకటేశ్వరనగర్(మాల్), పోలేపల్లిరాంనగర్, కుర్మపల్లి, ఎం.మల్లేపల్లి, చాకలిశేరుపల్లి, తక్కెళ్లపల్లి, వింజమూర్, నెల్వలపల్లి, నసర్లపల్లి, కిష్టారాయినిపల్లి, చింతపల్లి, వర్కాల, తి రుమలపురం, రాయినిగూడెం, బట్టుగూడెం, మల్లారెడ్డిపల్లి, పలు గ్రామాల్లో వీధి కుక్కలు గుంపులుగా సంచరిండంతో ప్రజలు పనుల కోసం బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ప్రదానంగా పిల్లలు, వృద్ధులు, ఒంటరిగా వెళ్తున్న సమయంలో వెంటపడుతూ దాడికి పాల్పడుతున్నాయి. గ్రామాల్లోని వీధుల్లో ద్విచక్రవాహనాలతో పాటు ఆటో, కారులో వెళ్లే వారిని కూడా వదలకుండా వెంబడిస్తున్నాయి. దీంతో వాహనదారులు అదుపు తప్పి రోడ్డుపై కిందపడి ప్రమాదాల బారిన పడుతున్నారు.

- ▶▶ గొడకొండ్ల గ్రామానికి చెందిన కోడిదూటి లక్ష్మమ వృద్ధురాలు. అక్టోబరు 22న పాల కోసం కిరణ దుకాణానికి వెళ్తుండగా కుక్కలు దాడి చేయడంతో గాయాలయ్యాయి.
- ▶▶ వేంకటేశ్వరనగర్‌కు చెందిన వైద్యుల శ్రీనాథ్ ఆలయానికి వెళ్తుండగా కుక్కలు వెనుక నుంచి వెళ్లి దాడి చేశాయి
- ▶▶ మండలంలోని సాయిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కేసగోని మల్లయ్య భోజనం చేసి పొలాల్లోకి వెళ్తుండగా మధ్యాహ్నం కుక్కలు దాడి చేశాయి.
- ▶▶ రంగారెడ్డి జిల్లా పాత మాల్ గ్రామానికి చెందిన మల్ల య్య పాల కోసం సైకిల్‌పై వస్తుండగా కుక్కలు వెంట వచ్చి దాడి చేశాయి.
- ▶▶ ఎం.మల్లేపల్లికి చెందిన ఐతపాక సాయిలు ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా కుక్కలు దాడి చేశాయి. కుర్మపల్లికి చెందిన బిసమోని రాములమ్మ బంధువుల ఇంటికి పోయి వస్తుండగా వీధి కుక్కలు దాడి చేసింది. వీరంతా ప్రభుత్వ ఆస్పత్రుల్లో టీకా వేయించుకున్నారు.

ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం కుక్కల నివారణపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి కుక్కలకు వ్యాక్సిన్ వేసి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చిన్నారులు భయపడుతున్నారు



చిన్నారులను ఒంటరిగా బయటకు పంపాలంటే నిత్యం భయంగా మారింది. ప్రధానంగా వీధుల్లో కుక్కలు గుంపులు-గుంపులుగా ఉంటూ బడికి వెళ్లే న్నా రులతో పాటు వృద్ధులను దాడి చేసి కరుస్తున్నాయి. వీధుల్లో ఆటోలు, కారులు, ద్విచక్రవాహనాలపై వారిని కూడా వదలకుండా కుక్కలు దాడికి పాల్పడుతున్నాయి. కుక్కల దాడిలో గాయపడిన వారు ఆస్పత్రిలో చికిత్స పొందేపరిస్థితి ఏర్పడింది. వీధి కుక్కలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది.

-తిరుపతయ్య, చిరువ్యాపారి, వీ.టి.నగర్

చర్యలు తీసుకుంటాం

గ్రామాల్లో వీధి కుక్కలపై ప్రణాళిక తయారు చేసుకొని వాటి నివారణకు చర్యలు తీసుకుంటాం. కుక్కలకు వ్యాక్సిన్‌తో పాటు వాటిని తీసుకెళ్లి అటవీప్రాంతంలో వదిలిపెట్టేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. కుక్కల దాడికి పాల్పడిన వారు జాగ్రత్తగా ఉండాలి.

- భానునాయక్,
పశువైద్యాధికారి, చింతపల్లి.

గణితశాస్త్రంపై పట్టు సాధించాలి

మిర్యాలగూడ టౌన్: గణితశాస్త్రంపై అవగాహన పెంచుకుని పట్టు సాధించాలని బకాల్‌వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి అన్నారు. పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెమ్ కోర్సుల్లో అగ్రస్థానం గణితానిదేనని, మ్యాథ్స్‌పై ప్రతిభ సాధిస్తే అన్ని సబ్జెక్టులపై అవగాహన వస్తుందన్నారు.

అమృత్ పనుల్లో పురోగతి సాధించాలి

మిర్యాలగూడ టౌన్: అమృత్ పనుల్లో పురోగతి సాధించాలని పబ్లిక్‌హెల్త్ శాఖ వరంగల్ ఎస్‌ఈ శ్రీనివాసరావు అన్నారు. అమృత్2 నిధులతో పట్టణంలో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. చైతన్యనగర్‌లోని బోటింగ్ పార్కు వద్ద నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్, వాటర్‌ట్యాంకులు, డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఈ వెంకన్న, నవీన్, చరణ్‌తేజ పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

మిర్యాలగూడ టౌన్: మెప్మా, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసినట్లు మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్షరాస్యత, బాల్య వివాహాల నిషేధం, భ్రూణ హత్యలు, శిశు విక్రయాల నిర్మూలన కోసం బాలల పరిరక్షణ కమిటీ పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో మహిళా సంక్షేమ శాఖ సూపర్‌వైజర్లు నీగమణి, నజీమా, పద్మ, లీలాకుమారి, బక్కయ్య పాల్గొన్నారు.

ఇసుకను సకాలంలో సరఫరా చేయాలి

మిర్యాలగూడటౌన్: ఇసుక సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సబ్ కలెక్టర్‌కు విన్నవించినట్లు బీజేపీ జిల్లా నాయకుడు బానావత్ రతన్‌సింగ్‌నాయక్ తెలిపారు. ఇసుక డంప్ వద్ద కాంట్రాక్టరు, సంబంధిత అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం లోపించడంతో ఇసుక రవాణా నిలిచిపోయిందన్నారు.

చట్టాల సవరణతో ఊరట

మిర్యాలగూడ టౌన్: చట్టాల సవరణతో కోట్లాది మంది కార్మికులకు ఊరట కలగనుందని బీజేపీ వాణిజ్యసెల్ జిల్లా కన్వీనర్ తల్లం అశోక్ అన్నారు. దేశంలో అమలవుతున్న 29 పాత చట్టాలను నాలుగు నూతన కోడ్‌లుగా మార్పు చేయడం హర్షనీయమన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

చింతపల్లి: మండలంలోని గొడకొండ్ల (వీ.టీనగర్) జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బోడాసు శ్రీనివాస్, బోడాసు భాస్కర్, బోడాసు రాజు (దేవరకొండ ఎస్‌ఐ) పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ చైర్మన్‌గా విద్యాధరచారి

చింతపల్లి: మండలంలోని అంగడి కుర్మపల్లి కాళికాదేవి, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా ముంజంపల్లి విద్యాధరాచారిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయంలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడిబియ్యం పోశారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్
- పలు మండలాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పట్టాల పంపిణీ

దేవరకొండ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం నేరేడుగొమ్ము, చందంపేట, చింతపల్లి మండలాల్లోని ఐదు గ్రామాల్లో 115 మంది లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉండి డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు ఎంపిక కాని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. గత బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఇళ్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ లో డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని గృహ నిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్‌ను కోరారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమా ర్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అలివేలూ సంజీవరెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నాయకులు సిరాజ్‌ఖాన్, జాల నర్సింహారెడ్డి, శ్రీశైలం యాదవ్‌తోపాటు తహసీల్దార్లు మధుసూదన్‌రెడ్డి, విజయలక్ష్మి, ఉమాదేవి , అయబ్ ఖాన్ పాల్గొన్నారు



దేవరకొండ లో మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, అధికారులు

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. స్థానిక ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో మం గళవారం నియోజకవర్గంలోని 4,480 మహిళ సంఘాలకు రూ.11.93 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. మహిళ సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జమునామాధవరెడ్డి, అలివేలు, రేఖాశ్రీధర్‌రెడ్డి, మారుపాకల అరుణాసురేష్‌గౌడ్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, వ ఎహిళలు మహిళలు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

● చింతపల్లి : మండలంలోని కుర్మేడ్, మల్లారెడ్డిపల్లిలో రూ.4.41 కోట్లతో ఏర్పాటుచేయనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలునాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికతో పని చేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, మాల్ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ దొంతం అలివేలూ సంజీవరెడ్డి, విద్యుతు శాఖ డీఈ విద్యాసాగర్‌రావు, ఏడీఈ సైదులు, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో సుజాత, ఎండీ .సీరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండ అధ్య క్షుడు అంగిరేకుల నాగభూషణ్, అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, లింగంపల్లి వెంకటయ్య, ఎరుకుల వెంకటయ్య గౌడ్, అంగిరేకుల గోవర్ధన్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వం కృషి



మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా,నవంబరు25(ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. హాలియా మునిసిపాలిటీలోని చైతన్య ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మహిళలు చూపిన ఆదరాభిమానమే కారణమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మహిళలు అండగా ఉండి సత్తా చాటాలన్నారు. మహిళలకు గౌరవం ఉండే వి దంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు నాణ్యమన చీరలను పంపిణీ చేశామన్నారు. కేవలం మహిళా సంఘాలకే కాకుండా ప్రతి మహిళలకు ఇందిరా శక్తి చీరలను పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ నేరవేర్చిందన్నారు. వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మహిళలకు పెద్దపీట వేస్తామని కేవలం ఓట్ల కోసం కాకుండా, మహిళలను బలోపేతం చేసేందుకు మహిళా శక్తి పెట్రోల్ పంపులు, సోలార్, యూనిఫాం స్టిచ్చింగ్, ఐకేపీ సెంటర్లు నిర్వహించే విధంగా వార అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. జిల్లాలో రూ. 13.16 కోట్ల మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందని, రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అత్యధిక రుణమాఫీ పొందిన రికార్డును సాధించిందన్నారు. అనంతరం మహిళలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్‌యాదవ్, మాజీ ఎంపీపీ భగవాన్‌నాయక్, మాజీ జడ్పీటీసీ రామేశ్వరీ, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతలచెర్వు రంగమ్మ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌నాయక్, బుచ్చిరెడ్డి, పబ్బు గిరి, వెంపటి శ్రీనివాస్, చింతల చంద్రారెడ్డి, నామని సుధాకర్, కుందూరు రాజేందర్‌రెడ్డి, భానుచందర్‌రెడ్డి, పగడాల నాగరాజు, నకిరేకంటి సైదులు, నకిరేకంటి సైదులు, తక్కెళ్లపల్లి సైదులు, సింగారపు నగేష్, పిల్లి ఆంజనేయులు, అలుగుల రమణారెడ్డి, కోట నాగిరెడ్డి, బూడిద విజయ్, గోవర్ధన్, ఏపీఎం లక్ష్మీనారాయణ, రాజేశ్వరీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



యోగేందర్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఎస్ఐ సాయిప్రశాంత్

హాలియా,నవంబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతో పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని హాలియా ఎస్.ఐ. సాయి ప్రశాంత్ అన్నారు. మంగళవారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో జరగబోయే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు నల్లగొండ జట్టుకు ఎంపికైన స్థానిక ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి యోగేందర్‌నాయక్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, చదువుతో పాటు క్రీడల్లో రా ణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయికి ఎం పికైన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, మహ్మద్ కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి



డిండిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ నాయకులు

డిండి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం చట్టబద్ధత రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు మండల కేంద్రంలో మంగళవారం జాతీయ బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో 46 తీసుకువచ్చి రిజర్వేష న్లు 50 శాతం మించకూడదని చెప్పడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. కార్యక్రమంలో బాదమోని శ్రీనివాస్‌గౌడ్, పోలం లక్ష్మణ్, వావిళ్ల సలయ్య, గిరమోని శ్రీనివాస్, తండు చంద్రయ్య, ఏటి కృష్ణ, రాధిక, గుర్రం సురేష్, రెడ్డి కోటేష్, ఎం.ఎ.కలీం, కడ్తాల బాలు, ఎండీ.రషీద్, మాధవ్‌గౌడ్, సుంకరి చంద్రయ్య, బాషిద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో డీసీసీ దుమారం !

(5వ పేజీ తరువాయి)

సీఎం వర్గం కాకపోవడం, రెడ్డి సామాజికవర్గానికి చెందినవాడినవడం, కాంగ్రెస్ నేతలను తాను దూషించకపోవడం, తనకు రాజకీయ వారసత్వం లేకపోవడం వల్లే పదవి ఇవ్వలేదని విమర్శలు గుప్పించారు. అదే సమయంలో మంత్రి వెంకట్‌రెడ్డి తలచుకుంటే తనకు ఆర్టీసీ చైర్మన్ వంటి కీలక కార్పొరేషన్ పదవి ఇప్పించగలరని, పార్లమెంట్ ఎన్నికల సమయంలో నియోజకవర్గ కార్యకర్తలందరీ సమక్షంలో మంత్రి వెంకట్‌రెడ్డి స్వయంగా తనకు ఈ విషయమై హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పదవి రానందుకు బాధలేదని, కానీ సీన్సియర్‌గా పనిచేసే కార్యకర్తను అధిష్ఠానం గుర్తించలేదని ఆరోపించడం సంచలనం సృష్టించింది. తాజాగా, సోషల్ మీడియాలో వీడియోల వ్య వహారంపై మంత్రి ఫిర్యాదు చేయడంతో డీసీసీ అధ్యక్ష పదవిపై దుమారం రేగింది. ఈ పరిస్థితుల్లో కీలకమైన డీసీసీ పదవిపై ఎలా ముందుకెళ్లాలనే అంశంలో అధిష్ఠానం జిల్లాకు చెందిన కీలక నేతలందరి అభిప్రాయాలు, సూచనల మే రకు తుది నిర్ణయం తీసుకుంటుందని, వివాదాలకు తావులేకుండా మంత్రిని నొప్పించకుండా, సామాజికవర్గాల సమతుల్యత దెబ్బతినకుండా మధ్యేమార్గంగా సమస్యను పరిష్కరిస్తుందనే ఆశాభావం కాంగ్రెస్ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

పాత బావుల పూడ్చివేతకు చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పిట్టలగూడెం వద్ద బావిని పరిశీలిస్తున్న ఎంపీవో ఆంజనేయులు, తదితరులు

గుర్రంపోడు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని రోడ్ల వెంట ప్రమాదకరంగా, నిరుపయోగంగా ఉన్న పాత బావుల పూడ్చివేతకు చర్యలు తీసుకుంటున్నారు. 'పాత బావులు. ప్రమాదాలకు నెలవు' శీర్షికతో ఈనెల 24వ ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పం దించిన జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని మంగళవారం మండల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎంపీవో ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి జగదీష్, కానిస్టేబుల్ సత్యం, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదిని జగదీశ్వర్‌రెడ్డి రోడ వెంట నిరుపయోగంగా, ప్రమాదకరంగా ఉన్న బావులను పరిశీలించారు. ప్రస్తుతం ప్రమాదాలు చోటు చేసుకోకుండా తాత్కాలిక తక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ సంబంధిత పాత బావులను పూడ్చేందుకు అయ్యే ఖర్చు గురించి జిల్లా కలెక్టర్‌కు నివేదికలు పంపిస్తామన్నారు.

వైభవంగా ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ

కొండమల్లేపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సీతారామ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం ధ్వజ స్తం భ పునఃప్రతిష్ఠ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, స్వస్తిపుణ్యహావాచనం, హోమం, జలాధివాసం, ధాన్యాదివాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, ధనంజయ్య, ఆలయ పూజారులు పాల గణపతిశర్మ, దేరం జయప్రకాశ్‌శర్మ, పాల్గొన్నారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ

దామరచర్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం అందించిన ఇందిరా మహిళా శక్తి చీరెలను మంగళవారం మండలంలోని లావూరితండాలోని మహిళలకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాళ్లపల్లి విజయ్, దావీదు, గ్రామ కార్యదర్శి సరిత, పాల్గొన్నారు.

మోగిన నగారా

(5వ పేజీ తరువాయి)

నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

పోలింగ్ సిబ్బంది నియామకం

గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రతీ పంచాయతీకి ఒక రిటర్నింగ్ అధికారిని నియమించారు. జిల్లా ఎన్నికల ప్రధాన పరిశీలకురాలిగా సీనియర్ ఐఏఎస్, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కొర్ర లక్ష్మి, ఎన్నికల వ్యయ పరిశీలకుడిగా ఆడిట్‌శాఖాధికారి వెంకట ఆదిత్య నియమితులయ్యారు. వీరితో పాటు మైక్రో అబ్జర్వర్లు, జోనల్ అధికారులను నియమించగా, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బృందాలను నియమించారు. జిల్లా వ్యాప్తంగా మూడు దశల్లో మొత్తం 869 గ్రామపంచాయతీలు 7,494 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రతీ వార్డుకు ఒక పోలింగ్‌స్టేషన్ చొప్పున ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా ప్రతీ పోలింగ్‌స్టేషన్‌కు ఒక పోలింగ్ అధికారి, ఇద్దరు అదనపు సిబ్బందిని నియమిస్తారు.

డివిజన్	జడ్పీటీసీ స్థానం	సర్పంచ్ స్థానాలు	వార్డులు /పోలింగ్‌స్టేషన్లు	పురుషులు ఓటర్లు	మహిళా ఓటర్లు	ఇతరులు	మొత్తం
దేవరకొండ	చందంపేట	30	250	15768	14910	1	30679
దేవరకొండ	చింతపల్లి	36	294	22418	22633	3	45054
దేవరకొండ	దేవరకొండ	41	316	17909	17806	1	35716
దేవరకొండ	గుడిపల్లి	12	104	6066	6205	0	12271
దేవరకొండ	డిండి	39	326	20660	20863	2	41525
దేవరకొండ	గుర్రంపోడు	38	314	18947	19623	1	38571
దేవరకొండ	కొండమల్లేపల్లి	27	216	14992	14604	3	29599
దేవరకొండ	నేరేడుగొమ్ము	21	170	10304	9955	3	20262
దేవరకొండ	పీఏపల్లి	25	216	13848	13790	6	27644
మొత్తం	9	269	2206	1,40,912	1,40,389	20	2,81,329

డివిజన్	జడ్పీటీసీ స్థానం	సర్పంచ్ స్థానాలు	వార్డులు /పోలింగ్‌స్టేషన్లు	పురుషులు ఓటర్లు	మహిళా ఓటర్లు	ఇతరులు	మొత్తం
మిర్యాలగూడ	అడవిదేవులపల్లి	13	108	7340	7334	0	14674
మిర్యాలగూడ	అనుముల	24	202	11588	12207	1	23796
మిర్యాలగూడ	దామరచర్ల	35	302	20179	20732	3	40914
మిర్యాలగూడ	మాడుగులపల్లి	28	238	14837	15686	0	30523
మిర్యాలగూడ	మిర్యాలగూడ	46	394	27130	28042	8	55180
మిర్యాలగూడ	నిడమనూరు	29	256	17516	18577	1	36094
మిర్యాలగూడ	పెద్దవూర	28	244	16921	17564	9	34494
మిర్యాలగూడ	టి.సాగర్	35	288	17381	17690	4	35075
మిర్యాలగూడ	త్రిపురారం	32	270	17963	18732	3	36698
మిర్యాలగూడ	వేములపల్లి	12	116	9966	10602	0	20568
మొత్తం	10	282	2418	1,60,821	1,67,166	29	3,28,016